RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 || సంచిక : 54 || గుంటూరు || ఆదివారం, ఏప్రిల్ 21, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12



# 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి

## మంచి చేసి ఒక్కడినే వస్తుంటే.. పది మందితో బాబు వస్తున్నాడు

- నేను బచ్చా అయితే.. నా చేతిలో ఓడిపోయిన నిన్ను ఏమనాలి
- మోసాలు, కుట్రలు, అబద్ధాలు, పొత్తులతో వస్తున్న వారిని ఈ ఎన్నికల్లో ఎదుర్కొంటున్నాం...
- చంద్రబాబుపై సీఎం జగన్ ఫైర్
- అనకాపల్లి జిల్లా చింతపాలెంలో మేమంతా సిద్ధం సభ
- చింతపాలెంలో జనసముద్రం కనిపిస్తోందన్న సీఎం జగన్
- సిద్ధం సభలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయని వెల్లడి
- మరి మీ బిడ్డ జగన్‌కు తోడెవరు...?
- జగన్‌కు తోడు ఆ దేవుడు, కోట్లమంది పేదలు, ఇంటింట్లో ఉన్న అక్కచెల్లెమ్మలు అని గర్వంగా చెప్పుకుంటున్నా.


**అనకాపల్లిజిల్లా**

ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఎన్నికలకు వస్తుంటే 75 ఏళ్ల వయసులో పది మందిని పోగేసుకుని ఎందుకు వస్తున్నావని చంద్రబాబును సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సింగిల్‌గా వస్తున్న తనను ఎదుర్కొనేందుకు బాబుకు ఎందుకు భయమో చెప్పాలన్నారు. ఒక్కే ఒక్కడిని ఎదుర్కొనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లాలో కొనసాగుతోంది. యాత్రలో భాగంగా శనివారం (ఏప్రిల్20) చింతపాలెం వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. ఈ మధ్య బాబు తనను బచ్చా అంటున్నాడని, తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలని సీఎం జగన్ ప్రశ్నించారు. 'కంసుడి ముందు కృష్ణుడు, మారీచుడి ముందు రాముడు కూడా బచ్చానే.. పోయేకాలం వస్తే విలన్లకు హీరోలు బచ్చాల్లాగానే కనిపిస్తారు. నేను బచ్చా అయితే, డజనుమందిని పోగేసుకుని ఎన్నికలకు వస్తున్న బాబు ఎవరు? ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 అందరూ తన చుట్టూ బాణాలు పట్టుకుని నిలుచున్నారు ఇంటింటికి జరిగిన మంచిని కొనసాగించాలని పెత్తందార్ల మీద యుద్ధం కొనసాగించడానికి వచ్చిన ప్రజా సైన్యమిది. మూడు వారాల్లో జరగబోతున్న ఈ ఎన్నికలు ఇంటింటి చరిత్రను నిర్ణయించే ఎన్నికలుగా గుర్తుండిపోతాయి. ఈ ఎన్నికలు పేదలు, రైతులు, పిల్లలు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు, పేద సామాజికవర్గాల వారి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. మంచి చేసి మనకు, మోసాలు, కుట్రలతో వచ్చే వారికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రతి ఇంటికి మంచి చేసి మనం, ప్రతి వర్గానికి మోసం చేసి వారు ఎన్నికల కోసం మళ్లీ భ్రమలు కల్పిస్తున్నారు. మళ్లీ మోసానికి దిగుతున్న ఈ అన్యాయస్తులను ఓడించేందుకు సిద్ధం కావాలి. జగన్‌ను ఓడించాలని వారు, పేదలను గెలిపించాలనే మా మధ్య జరిగే 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి మన ఈ సిద్ధం సభలు చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయి. ఉక్రోశం, కడుపు మంటతో చంద్రబాబు తన మీద రాళ్లు వేయమంటున్నాడు. నా మీద యుద్ధం చేయమంటున్నాడు. ఇది చంద్రబాబు, దత్తపుత్రుడు వాళ్ల వదిన మ్మల ఎజెండా. రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి వాళ్లకు అధికారం కావాలట' అని సీఎం జగన్

# అన్న, వదినల వద్ద షర్మిల అప్పు



- అన్న జగన్ వద్ద రూ. 82. 58 కోట్లు..
- వదిన భారతిరెడ్డి వద్ద రూ. 19.56 లక్షలు అప్పు ఉన్నట్లు వెల్లడి
- తన మొత్తం ఆస్తుల విలువ రూ. 182.82 కోట్లుగా పేర్కొన్న ఏపీసీసీ చీఫ్



# వైసీపీ దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలి

- సీఎం జగన్‌పై చంద్రబాబు ఆగ్రహం
- ఎన్నికల్లో వైసీపీ నేతలు ఓటుకి రూ.10వేలు ఇవ్వడానికి వస్తున్నారు
- ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టా
- కేజీఎఫ్-3ని చూడాలంటే సర్వేపల్లికి రావాలి: చంద్రబాబు
- నెల్లూరు జిల్లా పొదలకూరులో ప్రజాగళం సభ
- ఎండల బాదుడు కంటే వైసీపీ బాదుడే ఎక్కువగా ఉందన్న చంద్రబాబు
- ప్రజాగ్నిలో మే 13న వైసీపీ మాడి మసైపోతుందని వ్యాఖ్యలు

**నెల్లూరు:**

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కనీసం తన నియోజకవర్గానికైనా న్యాయం చేశారా? అని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఇలాంటి వారు మంత్రులు కాబట్టే ప్రజాస్వామ్యం విలవిలలాడుతోందని అన్నారు. శనివారం నాడు సర్వేపల్లి నియోజకవర్గంలో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ని కాకాణి గోవర్ధన్‌రెడ్డి తరిమేశారని చంద్రబాబు విరుచుకుపడ్డారు. దీంతో పదివేల మందికి ఉపాధి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు చెరువులు, గుట్టలు, కొండలు ఏదీ వదల్లేదని మండిపడ్డారు. సిలికాలో రూ.4500కోట్లు, క్వార్ట్జ్‌లో రూ.4000 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోరాడి బక్కచిక్కిపోయారని.. అక్రమ సొమ్ముతో కాకాణి బలిసిపోయారని విమర్శించారు. ఎన్నికల్లో వైసీపీ నేతలు ఓటుకి రూ.10వేలు ఇవ్వడానికి వస్తున్నారని ఆరోపించారు. సోమిరెడ్డి పట్టువదలని విక్రమార్కుడిలా మళ్లీ మీ ముందుకు వచ్చారని చెప్పారు. సోమిరెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపించి వైసీపీ దుర్మార్గపు పాలనను పాతిపెడతారా? లేదా? అని ప్రశ్నించారు. పలు సర్వేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని చెప్పాయన్నారు. కాకాణికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. -




# ప్రజలు తమ ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దు

- గణనీయమైన మార్పులకు సిద్ధంగా ఉంది
- ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో భారత పౌరులదే ప్రధాన పాత్ర
- ఆ పని చేయొద్దని ఓటర్లకు సీజేఐ చంద్రచూడ్ సూచన
- "మనమంతా ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశపు పౌరులం
- రాజ్యాంగం మనకు పౌరులుగా అనేక హక్కులను ఇచ్చింది
- అలాగే.. మనపై విధించిన విధులను సైతం నిర్వర్తించాలని ఈ రాజ్యాంగం ఆశిస్తుంది

# ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తోంది

- పరదాల మహారాణి కొంచెం జాగ్రత్తగా ఉండాలి:
- తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలో వారాహి విజయభేరి సభ
- పవన్ కల్యాణ్ వాడీవేడి ప్రసంగం
- రాష్ట్రాన్ని ఓ మహారాణి ఏలుతోందని వ్యాఖ్యలు
- పరదాల మహారాణి వెళ్లిపోవాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడి
- పవన్ కల్యాణ్‌కు ఊపిరితిత్తుల్లో నెమ్ము...
- అభిమానులకు జాగ్రత్తలు చెప్పిన జనసేన పార్టీ
- ఇటీవల తరచుగా అనారోగ్యం బారినపడుతున్న జనసేనాని
- కొన్ని రోజుల కిందట తీవ్ర జ్వరంతో హైదరాబాద్ వెళ్లిపోయిన పవన్
- మళ్లీ వచ్చి చంద్రబాబుతో ఉమ్మడిగా ఎన్నికల ప్రచారం



**తూర్పు గోదావరి**

జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలో నిర్వహించిన వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సభకు రాజమండ్రి లోక్ సభ స్థానం బీజేపీ అభ్యర్థి పురందేశ్వరి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ ప్రసంగిస్తూ... కాకినాడ ఆదిత్య కాలేజీ విద్యార్థులు పరదాల మహారాణిని ఇబ్బంది పెట్టారంట అంటూ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. మన రాష్ట్రాన్ని ఏలే మహారాణి కొంచెం జాగ్రత్తగా ఉండాలి... విద్యార్థులు కక్ష పెంచేసుకుంటారు... ఆ మహారాణి వెళ్లిపోవాల్సిన సమయం ఆసన్నమైంది... కొత్త తరానికి భవిష్యత్



# 400 సీట్ల లక్ష్యం అంత ఈజీ కాదు..

- ప్రధానిపై శరద్ పవార్ మండిపాటు..
- సాగునీటి కుంభకోణానికి ప్రకటన కాదు... ఇందులో బాధ్యులెవరో తెలపాలి
- ఈ కుంభకోణంపై విచారణ జరిపి, నిజానిజాలను ప్రజలకు చెప్పాలి
- మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి, మహాయుతి మధ్యే ప్రధాన పోటీ

# సంపాదకీయం

## మైండ్ గేమ్‌తో ప్రజలను మాయ చేయొచ్చా!

పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ప్రజలతో 'మైండ్ గేమ్' ఆడేలా కనిపిస్తున్నాయి. ప్రజలను గందరగోళానికి గురి చేసి ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ఉన్నాయి. అయితే తెలంగాణ ఓటర్లు అన్ని పార్టీలను నిశితంగా గమనిస్తున్నారు. నాయకుల మాటల్లోని అంతరార్థాలను గుర్తిస్తున్నారు. వాస్తవాలను గుర్తించి.. వాటిని సోషల్ మీడియా ద్వారా ప్రచారం సైతం చేస్తున్నారు. అయితే ఏ పార్టీ నేతల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మారనేది మాత్రం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చాకనే తేలనుంది. 'నాతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు.. ఏడాది తర్వాత ఈ ప్రభుత్వం ఉండదు' ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి.. 'కాంగ్రెస్ సర్కారు ఎక్కువ రోజులు ఉండదు.. రేవంత్ రెడ్డి సీఎంగా కొనసాగే అవకాశాలు తక్కువ'... ఇవీ బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి కామెంట్స్... 'బీఆర్ఎస్ఎల్పీ త్వరలోనే 'హస్తం'లో విలీనమవుతుంది. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు..' కాంగ్రెస్ నేతల లీకులివి.. పార్లమెంట్ ఎన్నికల వేళ ఆయా పార్టీల నేతలు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను మాయ చేసేలా ఉన్నాయి. అయితే ఇవన్నీ కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి జనాన్ని గందరగోళంలో పడేసే ఉద్దేశ్యంతోనే చేస్తున్నట్టు కనిపిస్తున్నాయి.

కేసీఆర్ పట్ల సాఫ్ట్ కార్నర్‌గా ఉంటారనే పేరున్న కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా రెస్పాన్సిబిలిటీస్ తీసుకున్నాక.. కాంగ్రెస్ సరికొత్త ప్రచారాన్ని తెరపైకి తీసుకొచ్చింది. కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డికి పదవి అప్పగించారని ప్రచారం మొదలుపెట్టింది. బీఆర్ఎస్.. బీజేపీకి 'బీ' టీమ్ అని, అందుకే బండి సంజయ్‌ను తప్పించి.. ఆయనను ఎంపిక చేశారని పదేపదే చెప్పింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితను అరెస్టు చేయకపోవడం ఇందుకు నిదర్శనంగా చూపించింది. ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మినట్టు కనిపించారు. బీఆర్ఎస్‌పై కోపంతో అప్పటి వరకు బీజేపీ వైపు నిలిచిన వాళ్లు కాంగ్రెస్ వైపు మళ్లడం ప్రారంభించారు. బీజేపీకి సపోర్ట్ చేస్తే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆందోళన చెందారు. దీంతో వన్ సైడెడ్‌గా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పవర్ లోకి వచ్చింది. బీజేపీ తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీపై వైపు దృష్టి సారించారు. సీనియర్ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఎంతోమంది బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో, బీజేపీలో చేరిపోయారు. కీలక నేతలు మెల్లమెల్లగా పార్టీని వీడుతున్నారు. దీంతో పార్టీ బలహీనం కాకుండా ఉండటానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదని బీఆర్ఎన్ ప్రచారం మొదలుపెట్టింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఒకసారి తమతోనే ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పడం, రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని మరోసారి చెప్పడం, బీజేపీయే ప్రభుత్వాన్ని పడగొడుతుందని పేర్కొంటుండడం ప్రజలను గందరగోళంలో పడేస్తున్నది. 'అబ్ కీ బార్.. చార్ సౌ పార్' నినాదంతో లోక్ సభ ఎన్నికలకు వెళ్తున్న బీజేపీ తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన అనుభవంతో ముందుగా బీజేపీకి బీఆర్ఎన్ 'బీ–టీమ్' అనే మచ్చను తొలగించాలనుకుంటున్నది. తద్వారా రాష్ట్ర ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం పెరుగుతుందని భావిస్తున్నది. అందులో భాగంగానే ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను అరెస్ట్ చేశారనే ప్రచారం సైతం జరుగుతున్నది. అంతేకాకుండా బీజేపీ నేతలు ఏక కాలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ను కలిపి విమర్శించారు. ఆ పార్టీల మధ్య అంతర్గత అవగాహన ఉందని ఆరోపిస్తున్నారు. ప్రచారంలో ఎక్కువ శాతం ప్రధాని మోడీ పైనే ఆధారపడుతున్నా.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదంటూ కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి వంటి నేతలు పదేపదే మాట్లాడుతున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరిస్తున్నారు. పనిలో పనిగా బీఆర్ఎస్ అవినీతిని సైతం లేవనెత్తుతున్నారు. తద్వారా తమకు ఏ పార్టీతోనూ ఎలాంటి అంతర్గత అవగాహన లేదని ప్రజల్లో తీసుకెళ్లి.. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని భావిస్తున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలను గెలవాలని టార్గెట్ గా పెట్టుకున్నది. ఇందుకోసం విపక్షాలను వీక్ చేసేలా అడుగులు వేస్తున్నది. ముందుగా బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసి అందులోని ఎంపీ, ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్పించుకుంటున్నది. పనిలో పనిగా బీజేపీకి చెందిన నేతలకు సైతం ద్వారాలు తెరిచింది. బలమైన అభ్యర్థులు దొరకని చోట ఇతర పార్టీల నేతలను చేర్పించుకొని టికెట్లు ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే బీఆర్ఎస్.. బీజేపీకి బీ టీమ్ అని ప్రచారం చేస్తున్నది. అందుకే రెండు పార్టీల నాయకులు తమ ప్రభుత్వం ఏడాది కూడా ఉండదంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తున్నది. ప్రజల్లో సింపతీ కోసం ప్రయత్నిస్తున్నది. ప్రజలతో మైండ్ గేమ్ ఆడేలా అన్ని పార్టీలు చేస్తున్న ఈ ప్రకటనలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. నాయకుల మాటల అంతరార్థాన్ని గుర్తిస్తున్నారు. ఏ పార్టీ నేతల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మారనేది మాత్రం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చాకనే తేలనుంది.

# కేరళపై రాహుల్ విమర్శల్లో వాస్తవమెంత?

నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక, ఆర్థిక, మత, రాజకీయ విషయాలపై కాంగ్రెస్ ఇతర భాగ స్వామ్య పక్షాలతో కలసి ఐక్య అవగాహన, ఉమ్మడి ప్రణాళికను రూపొం దించుకోలేదు. 'ఇండియా' కూటమి ఉమ్మడి ఏకీకృత కార్యాచరణ పై కూడా స్పష్టత లేదు. ఎవరికి తోచినది వారు మాట్లాడుతున్నారు. ఎవరి దారి వారిదే. బిజెపి లాంటి బలమైన పార్టీతో పోరా డుతున్నామనే సోయి కాంగ్రెస్‌కు ఉన్నట్లు కనపడటం లేదు. ముఖ్యంగా సిఎఎ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద కాంగ్రెస్ తన అభిప్రా యాలు ఏమిటో ఎందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చేలేదని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. సిఎఎ గురించి అమెరికా విమర్శించినా కాంగ్రెస్ పార్టీ ప్రణాళి కలో మాత్రం కనీస ప్రస్తావన కూడా లేకపోవటం శోచనీయం.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ విపక్ష రాష్ట్రాల ముఖ్యమంత్రులను బిజెపి ప్రభుత్వం తన దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తూ వెంటపడి వేధించినట్లుగా, కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంట ఎందుకు పడటం లేదంటూ ప్రశ్నంచారు. పైగా ఎల్‌డిఎఫ్‌తో బిజెపికి దోస్తీ కుదిరిందా! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీలు కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నాయని వాపోయారు. అందుకే బిజెపిని ఎల్‌డిఎఫ్ విమర్శించటం లేదని, అందుకే బిజెపి దాడి చేయకుండా మిన్నకుందా? అంటూ ఈ అసంబద్ధమైన ప్రశ్నలు వేశారు. నిజానికీ కేరళలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు చాలా తక్కువగా కనపడుతున్నాయి. పైగా కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రుల సంతానం సొంత పార్టీని విమర్శిస్తూ బిజెపిలోకి చేరిపోవడంతో కాంగ్రెస్ పునాదులు కృంగిపోయాయి. కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ కారణాలతో బిజెపి పంచన చేరుతున్నారు. అందుకే రాహుల్ ఫ్రస్ట్రేషన్‌లో ఉండి, వాస్తవాలు మరచి చేసిన విమర్శలో డొల్లతనం కనపడుతున్నది.పైగా, గతంలో కాంగ్రెస్ బిజెపితో జతకట్టి సిపిఎం పై పోరాడిన చరిత్రను రాహుల్ అంతత్వరగా మరిచారా? నిజానికి సిపిఎం మొదటి నుండి బిజెపికి, కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తుంది. అవి రెండూ బూర్జువా పార్టీలే అనే అవగాహన మొదటి నుండి చేసేదే. బిజెపి మతతత్వాన్ని, నియంతృత్వ ధోరణినిని దేశ వ్యాప్తంగా వామపక్షాలు చేసినంత తీవ్ర విమర్శలు మరే పార్టీ అయిన చేసిందా? కాంగ్రెస్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. గతంలో కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు గల్లీ నుండి ఢిల్లీ దాకా, పాతాళం నుండి ఆకాశం అంచుల వరకు కాంగ్రెస్ వివిధ స్థాయిల్లో చేసిన అవినీతి, అధికార దుర్వినియోగ చరిత్ర ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం గుప్పిటలో ఉంది. అందుకే బిజెపి కాంగ్రెస్ ను శాశ్వతంగా అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నది. తన దర్యాప్తు సంస్థలను అందుకోసం కాంగ్రెస్ పైన, ఇతర విపక్షాలపైకి ఉసిగొల్పుతుంది. అయితే కాంగ్రెస్ గతంలో చేసిన అవినీతి, అధికార దుర్వినియోగం సిపిఎం చేయలేదు. కనుక బిజెపికి కక్ష తీర్చుకోవడానికి అవకాశం లేకపోయింది. అంతేకానీ బిజెపికి వామపక్షాలపై ప్రేమ ఉండి కాదు.ఇంత వరకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను వామపక్షాలు ఎప్పుడూ, ఎక్కడా, ఎన్నడూ సమర్థించలేదు. పైగా బిజెపి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రతి సందర్భంలోనూ ఘాటుగా విమర్శించింది కూడా. బిజెపితో పోరాడటానికి సర్వదా సిద్ధమైన వామపక్షాలతో మిత్రత్వం పెంచుకోవడానికి బదులుగా ఇలా రాజకీయంగా పతనమవుతూ రాహుల్ గాంధీ మాట్లాడటం పెద్ద తప్పు. ఆయన ఉపన్యాసం పరోక్షంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పైన తప్పుడు కేసులు పెట్టమని మోడీని వేడుకున్నట్లుగా కనపడుతున్నది తప్ప మరొకటి కాదు. కాబోయే ప్రధానిగా రాహుల్ గాంధీని ఊహించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, ఇతర అభిమానులు రాహుల్ గాంధీకి అంత పరిణతి ఉందా! అని ప్రశ్నించుకోవాలి. ఇంకా ఆ దశకు రాహుల్ చేరుకోలేదని ఆయన మాటలు, చేతలు దేశ ప్రజలకు తేటగా తెలుపుతున్నాయి.తనకు మిత్రులెవరో, శత్రువులెవరో గుర్తించలేని అస్పష్టత ఆయన మాటల్లో కనపడుతున్నది. ఈ అసంబద్ధ మాటలే 'ఇండియా' కూటమిని ఐక్యత లేకుండా బలహీనం చేస్తుంది. నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక, ఆర్థిక, మత, రాజకీయ విషయాలపై కాంగ్రెస్ ఇతర భాగస్వామ్య పక్షాలతో కలసి ఐక్య అవగాహన, ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకోలేదు. 'ఇండియా' కూటమి ఉమ్మడి ఏకీకృత కార్యాచరణ పై కూడా స్పష్టత లేదు. ఎవరికి తోచినది వారు మాట్లాడుతున్నారు. ఎవరి దారి వారిదే. బిజెపి లాంటి బలమైన పార్టీతో పోరాడుతున్నామనే సోయి కాంగ్రెస్‌కు ఉన్నట్లు కనపడటం లేదు. ముఖ్యంగా సిఎఎ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద కాంగ్రెస్ తన అభిప్రాయాలు ఏమిటో ఎందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చేలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సిఎఎ గురించి అమెరికా విమర్శించినా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో మాత్రం కనీస ప్రస్తావన కూడా లేకపోవటం శోచనీయం. ఈ ప్రధాన అంశాలపై పోరాడిన చరిత్ర కూడా కాంగ్రెసు శ్రేణులకు లేదు. పైగా సిఎఎకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలతో కలసి కేరళ ప్రభుత్వం నిరసన తలపెడితే చివరి క్షణంలో కాంగ్రెస్ మెల్లెగా వెనక్కు జారుకుంది. ఈ విషయంలో కాంగ్రెస్ తమ ఉద్దేశాలను ప్రజలకు చెప్పితీరాలి. అలాగే జమ్మూలోని కథువాలో 8 ఏళ్ళ బాలిక మీద అత్యాచారం, హత్య చేసిన ఉదంతం దేశంలో తీవ్ర సంచలనం కలిగించిన విషయంగా అందరికీ తెలిసిందే. ఈ కథువా ఉదంతంలో నిందితులకు మద్దతుగా ప్రదర్శనలు చేసిన వారిలో ఒకడైన బిజెపి నేత చౌదరి లాల్ సింగ్‌ను స్వయంగా రాహుల్ గాంధీ గత నెలలో కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడం దేశ ప్రజలకు ఆశ్చర్యం, ఆందోళన కలిగించింది. ఇప్పుడు ఏకంగా ఆ నిందితుడు చౌదరీ లాల్ సింగ్‌ను ఉదంపూర్ లోక్‌సభ అభ్యర్థిగా కాంగ్రెస్ నిలిపడం దేశాన్ని షాక్‌కు గురిచేసింది.ఇదేనా దేశ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చే హామీ. రాజకీయంగా బిజెపిని వ్యతిరేకించడం అంటే? ఎన్నికల బాండ్ల కుంభకోణంలో బిజెపి ప్రధానంగా లాభపడిన మాట నిజమే. అది దేశ సంపదను లూటీ చేసిందని రాహుల్ విమర్శించాడు. బాగానే ఉంది. కానీ, కాంగ్రెస్ కూడా అదే ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 1,952 కోట్లు లబ్ధి పొందిన రెండవ అతి పెద్ద పార్టీ. అది మాత్రం లూటీదారుడు ముద్ర పడకుండా తప్పించుకుంటుందా? కాంగ్రెస్ ఇప్పటికైనా తన ఎన్నికల ప్రచారంలో ఊహలు, భ్రమలు వీడాలి. తన పార్టీ ప్రణాళికలో ఆచరణ సాధ్యమైన విషయాలను మాత్రమే ప్రధానంగా ప్రస్తావించాలి.

ఆచరణ సాధ్యం కాని వాటిని బహిరంగంగా ప్రకటించి వాటిని వదులుకోవాలి. ఇప్పటికే కర్నాటకా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అలవిగాని ఎన్నికల వాగ్దానాలు చేశాయి. వాటిని ఆచరణలో నెరవేర్చలేక నానాఅగచాట్లు పడుతున్నాయి. బిజెపి ఎన్నికల గ్యారెంటీలోని లోపాలను కూడా కాంగ్రెస్ సహేతుకంగా విమర్శించాలి.అంతేగానీ బలమైన బిజెపిని ఎదుర్కొనే భావసారూప్యం గల మిత్రపక్షాలలో చీలికలు తీసుకు రావడానికి రాహుల్ మాటలు, చేతలూ దోహదం చేయకుండా చూసుకోవాలి. చేసిన తప్పులు సరిదిద్దుకోలేకపోతే ముప్పును ఎదుర్కోక తప్పదు.

# సాగు నేలలు నిస్సార ఎడారులుగా మారుతున్నాయా...!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

1960ల్లో నార్మన్ బోర్లాగ్ నాయకత్వంలో వచ్చిన హరిత విప్లవంతో వరి, గోధుమ లాంటి పొట్టి వంటలను ఏళ్ల తరబడి సాగుచేయడంతో నేలలు నిస్సారమై ఎడారీకరణకు బీజాలు పడ్డాయి. 1970ల్లో వచ్చిన స్వల్పకాలిక వరి వంగడాల సాగుతో దిగుబడులు పెరిగినా, నాణానికి మరో వైపున సారవంతమైన వ్యవసాయ నేలలు క్రమంగా నిస్సారమైన ఎడారులుగా మారే ప్రమాదపు అంచున ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూపీ, పంజాబ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి గంగా పరివాహక ప్రాంతాల్లో 5 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ క్షేత్రాలు ఎడారీకరణకు చేరువలో ఉన్నాయని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు.

ప్రపంచ ధరిత్రి దినం–2024:

భూవాతావరణంలో వస్తున్న ప్రతికూల మార్పులకు తోడుగా పర్యావరణ విచ్ఛిన్నతల నేపథ్యంలో భూగోళ నివాసయోగ్యత కాపాడడానికి 1970 నుంచి ప్రతి ఏట 22 ఏప్రిల్‌న ఐరాస సభ్యదేశాలు "ప్రపంచ ధరిత్రి దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది ప్రపంచ ధరిత్రి దినం–2024 నినాదంగా "ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ (భూగ్రహానికి వ్యతిరేకంగా గరళ ప్లాస్టిక్)" అనే అంశాన్ని తీసుకొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేలకు చేరి జీవ విచ్ఛిన్నం కాకుండా వందల ఏండ్లు మట్టిలోనే ఉంటూ నేల నాణ్యతను తగ్గించడం జరుగుతున్నది. పట్టణాలు, మహానగరాల పరిసరాలు ప్లాస్టిక్ వ్యర్థాల గుట్టలతో చుట్టుముట్టబడుతున్నాయి. నేల ఎడారీకరణకు ఊతం ఇస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని కట్టడి చేస్తూ భూమాత ఒడిని కాలుష్య రహిత పవిత్ర క్షేత్రంగా మార్చడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలి.

భూగోళంపై బీడు భూములే అధికం:

భూగోళంపై ఉన్న నేలలో 40 శాతం వరకు నీటి వసతులు లేని బీడు భూములే (డ్రై లాండ్స్) ఉన్నాయని, ఈ భూముల్లో 2 బిలియన్ల ప్రజలు జీవిస్తున్నారని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 12 మిలియన్ ఘనపు కిలోమీటర్ల శుష్క భూములు (అరిడ్ లాండ్స్) ఎడారీకరణకు లోనైనాయని, దాదాపు 20 శాతం బీడు భూములు క్షీణత(డీగ్రేడేషన్)కు గురి అయ్యాయని గణాంకాలు వివరిస్తున్నాయి. భూగోళంపై ఉన్న 20 శాతం నేలల్లో సగం వరకు ఎడారీకరణ ప్రమాదపు అంచున ఉన్నాయని, ప్రతి ఏటా 12 మిలియన్ హెక్టార్ల సారవంతమైన నేల ఎడారీకరణ ఉచ్చులో పడుతున్నదని తేలింది. ఈ అవాంఛనీయ సంక్షోభ ఫలితంగా 3 బిలియన్ల ప్రజలు ఆహార కొరతతో పేదరికంలోకి నెట్టబడడం జరుగుతున్నది. ఈ దుష్పరిణామాల వల్ల ఒక బిలియన్ ప్రజల ఆకలి చావులు పెరుగుతాయని పేర్కొనబడింది.

ఎడారీకరణ దుష్ప్రభావాలు:


సహజ విపత్తులు లేదా మానవ కృత్రిమ కార్యాల వల్ల సారవంతమైన నేల నిర్వీర్యం, నిస్సారం కావడాన్ని ఎడారీకరణగా పేర్కొంటారు. ఈ నేలలకు పోషకాలను అందిస్తూ, వెంటనే సారాన్ని అందించని యెడల వ్యవసాయ యోగ్యతను కోల్పోయి, వ్యవసాయ వినియోగానికి పనికి రాకుండా శుష్క భూములుగా మారిపోతాయని గమనించాలి. సకాలంలో స్పందించని యెడల కొంత కాలానికి నేల నాణ్యత నశించి, క్రమంగా వ్యవసాయ దిగుబడులు పూర్తిగా తగ్గి, శాశ్వితంగా కోలుకోలేని దుస్థితికి చేరుతూ ఎడారులను తలపిస్తాయి. నేలను అత్యాశతో సాగుకు వాడితే పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, జీవ వైవిధ్య వినాశనం, అంటువ్యాధులు ప్రబలడం జరుగుతాయి. దీని పర్యవసానంగా నీటి కొరత, జీవన భృతి, ప్రకృతి విపత్తులు కూడా చూడవచ్చు. వెంటనే మానవ సమాజం మేల్కొని ఎడారీకరణకు అడ్డుకట్టవేయని యెడల రాబోయే 25 ఏండ్లలో 12 శాతం ఆహార ఉత్పత్తి పడిపోయి, 30 శాతం ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడం, పేదరికం పెరగడం జరిగి, ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అధిగమించడం వీలుకాని దుస్థితి వస్తుందని గమనించాలి. 2030 వరకు 350 మిలియన్ హెక్టార్ల నిస్సార ఎడారి భూముల నాణ్యతను పునర్ ప్రతిష్టాపన చేయడంతో దాదాపు 26 గీగా టన్నుల గ్రీన్‌హౌజ్ వాయువులు వాతావరణలోంచి తొలగించబడుతాయని అంచనా వేస్తున్నారు. ఎడారీరకణను కట్టడి చేయడంతో వ్యవసాయ ఉత్పాదులు, అనుబంధ పరిశ్రమలు, పోషకాహార లభ్యత, నీటి లభ్యత, జీవ వైవిధ్య పరిరక్షణ పెరిగి వాతావరణంలో సకారాత్మక మార్పులకు పునాది పడుతుంది.

ఎడారీకరణ కట్టడి మార్గాలు:

కృత్రిమ ఎరువులు అధికంగా వాడడం , విచక్షణారహిత రసాయనాల వాడకం, అధిక నీటి వినియోగంతో దిగుబడులు పెరిగి ఆహార భద్రత సుసాధ్యమైనప్పటికీ ఏకకాలంలో ఎడారీకరణ కూడా పెరగడం విచారకరం. నేలలోని సారాన్ని అనేక ఏండ్లుగా దురాశతో లాగుతూ, దిగుబడులను పెంచుకునే ప్రయత్నాలలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడంతో నేలలోని హిత సూక్ష్మజీవులు, ఇతర జీవులు నశించడంతో సారవంతమైన నేలలు క్రమంగా నిస్సారమై ఎడారీకరణకు చేరువ కావడం చూస్తుండగానే జరిగిపోయింది. నేల ఎడారీకరణ, నేల కోత, నేల నాణ్యతలో క్షీణతలు కాలక్రమంలో జరగడం వాస్తవ అనుభవంగా గుర్తిస్తున్నాం. అడవుల నరికి వేత, పచ్చిక బయళ్లు / చెట్టు చేమల్ని తొలగించడం, పశుగ్రాస వినియోగం, వ్యవసాయ క్షేత్రాల విస్తరణ, రోడ్ల నిర్మాణం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ లాంటి మానవ ఆధునిక క్రియలు ఎడారీకరణను అనేక రెట్లు పెంచడం జరిగింది. అత్యాధునిక యంత్రాల వినియోగం, ఒకే రకమైన పంటలు వేయడం, నేల నాణ్యతను అతిగా పీల్చడం, నేల కాలుష్యం లాంటి కారణాలతో నాణ్యమైన నేలలు నిస్సారమై ఎడారులను తలపించుట ప్రారంభమైంది. ఆహార వ్యర్థాలను తగ్గించడంతో పాటు పంట మార్పిడి పద్ధతులు, పరిమిత పట్టణీకరణ, విచక్షణాయుత ఎరువులు/ పురుగు మందులు వాడకం లాంటి అనేక చర్యలు ఎడారీకరణను అడ్డుకుంటాయి. సారవంతమైన నేలలు మానవాళి ఉనికికి ప్రతిరూపాలని తెలుసుకొంటూ, గ్రీన్‌హౌజ్ వాయువులను నియంత్రిణ చేయడమే కాకుండా మొక్కలు, జంతువులు మరియు మానవాళిని సుసంపన్నం చేయడానికి ఎడారీకరణకు ఆనకట్ట వేయబడుతుంది. మానవ కనీస అవసరాలైన కూడు, గుడ్డ, గూడులను అందించుటలో సారవంతమైన నేలలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయని, నేల సారాన్ని కాపాడడమంటే జీవన ప్రమాణాలను పెంచుకోవడమే అని భావిద్దాం. నాణ్యమైన మట్టి సువాసనను ఆశ్వీవాదిస్తూ, పిడికిళ్లోకి తీసుకొని ముద్దాడుదాం.

# పాలనా యంత్రాంగానికి వెన్నెముకలు పౌర సేవలు

జాతీయ పౌర సేవల దినోత్సవం ఏప్రిల్ 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు.భారత పౌర సేవలు, (సివిల్ సర్వీసెస్) అంటే ప్రభుత్వ అధికా రులు దేశానికి, ప్రజలకు చేసే సేవలు. భారత పరిపాలనా వ్యవస్థ లో ఈ "భారత పౌర సేవలు" అతిముఖ్య రంగం. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరిపాలనా బాధ్యతలను నిర్వర్తిం చే గురుతర బాధ్యత ఈ రంగానిది. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉంటూ మంత్రులుగా వ్యవహరిస్తారు. అలా కొద్ది మంది ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగించడం సాధ్యం కాని విషయం. సేవారంగంలో గల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యతను పౌర సేవల అధికారులు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రతినిధులుగా శాసన కర్తలుగా, మంత్రులు పాలసీలను తయారు చేస్తే, సేవారంగం వాటిని అమలు పరుస్తుంది.పౌర సేవల వ్యవస్థ పరిపాలన యంత్రాంగానికి వెన్నుముక లాంటిది. ఇది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా శాశ్వత కార్యనిర్వాహక శాఖ. ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పథకాలను క్షేత్ర స్థాయిలో విజయ వంతంగా అమలు జరిపే బాధ్యత పౌర సేవకులదే. పౌర సేవల విభాగాలు మూడుగా విభజింప బడ్డాయి. ఇవి రాజ్యాంగ అధికారాలచే ఏర్పాటు చేయబడ్డాయి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) లతోపాటు సెంట్రల్ గ్రూప్ ఏ అండ్ గ్రూప్ బీ తదితర సర్వీసులు. ప్రస్తుతం అమలులో వున్న భారత పౌరసేవా రంగం (ఇండియన్ సివిల్ సర్వీసెస్) పూర్వ బ్రిటీషు ఇండియా భారత ప్రజా సేవ విధానాలపై ఆధారపడి భారత విభజన జరిగిన 1947 తరువాత నుండి అమలులోకి వచ్చింది.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారివారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయ పౌర సేవల సంస్థ 2016, ఏప్రిల్ 21 ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. పౌర సేవల అధికారుల పనుల కార్యక్రమాలను ప్రోత్సహిం చేందుకు, ప్రశంసిం చేందుకు పౌర సేవలం దినోత్సవాన్ని ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు.




బ్రిటిష్ కాలంలోనే పౌర సేవలు అనే పదం పుట్టింది. వారన్ హెస్టింగ్స్, చార్లెస్ కార్న్ వాలిస్, ఈ సేవలకు పునాదులు వేశారు. బ్రిటిష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛ విముక్తులైన తర్వాత అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలనా విభాగం చూసు కునేది. భారతీయుల పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు.బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారత స్వతంత్ర ప్రతిపత్తి అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వ్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభించారు. 1947లో ఢిల్లీలోని మెట్‌కాల్ఫ్ హౌస్‌లో స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించిన రోజు జ్ఞాపకా ర్థం ఈ తేదీని ఎంచుకున్నారు. అతను సివిల్ సర్వెంట్లను స్టీల్ ఫ్రేం (ఉక్కు చట్రం) ఆఫ్ ఇండియాగా పేర్కొన్నాడు. అటువంటి మొదటి కార్యక్రమం 21 ఏప్రిల్ 2006న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. పౌర సేవల అధికారులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు, పబ్లిక్ రంగ సంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాలున్నవారు. ఈ అధికారులు ప్రభుత్వ విధానాలను అమలు పరచి పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందించిన వ్యక్తులకు బృందాలను పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా నుంది. అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధాన మంత్రి పురస్కారాన్ని ఇస్తారు. అత్యుత్తమ సేవలను అందించిన వారికి "ప్రధాన మంత్రి "అవార్డును ఇస్తారు.పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌర సేవల ఉద్యోగులకు శిక్షణా కార్యాక్రమాలు నిర్వహించ బడుతాయి. పౌర సేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు.

విశ్వవిద్యాలయ పట్టభద్రులు, పైబడి విద్యగల వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు.పి.ఎస్.సి) ఒక ప్రత్యేక పరీక్షా విధానం ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహించి అర్హత పొందినవారిని ఆయా సేవా రంగాలలో నియమిస్తారు.

ముఖ్యమైన కార్యక్రమాలకు వినూత్న ఆవిష్కరణలకు చెందిన కేటగిరీలలో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామి గంగే యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, డిజిటల్ చెల్లింపుల వంటి కీలక కార్యక్రమాల అమలు ప్రాతిపదికన అవార్డుల ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నవీన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలలను సాకారం చేసేందుకు ఈ అవార్డులను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఉపాధి హామీ చట్టం పనులు 200 రోజులు కల్పించాలి, రోజు కూలీ 600ఇవ్వాలి.

## ఏఐపీకేఎంఎస్ కె అర్జునరావు డిమాండ్




వైరా ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): వైరా మండలం,పాలడుగు గ్రామంలో ఉపాధి హామీ చట్టం పనులు చేస్తున్నపని ప్రదేశంలోకి వెల్లి కూలీలను సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశిస్తూ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్టనాయకులు కామ్రేడ్ కె అర్జునరావు రావు మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం పనులు 200రోజులుగ్రామాల్లో కల్పించాలనీ,రోజు కూలి రూ 600లు ఇవ్వాలనీ , మీటర్ల కోలతను పెట్టడం వల్ల కార్మికులకు తక్కువ వేతనం వచ్చి నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వేసవికాలంలో మెడికల్ కిట్టు,

టెంటు, వాటర్, పనిముట్లు కార్మికులకు సప్లై చేయాలన్న డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోజై పీకేఎంఎస్ వైరా డివిజన్ కమిటీ అధ్యక్షులు ఎస్ కే జానీ, గుత్తా హనుమంతరావు, మోదుగు గోవిందు, ఎస్.కె మౌలానా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం చంద్రబాబు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి) దేశానికె ఆదర్శ ముఖ్యమంత్రి చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు వండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేద ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసిన తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత నాయకుడు చంద్రబాబు అని ఓం ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. శనివారం చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్బంగా చిన్న పిల్లల ఆసుపత్రి లో పండ్లు పంపిణి చేశారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ ,యబన్న చౌదరి, పెంటయ్య, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సర్వ సభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని విశ్రాంత ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్షులు యల్ మనోహర్ ప్రసాద్ గౌడ్ కోరారు. ఈసందర్బంగా శనివారం పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈనెల 22వ తేదీ కోస్గి పట్టణంలోని పంచాక్షరి ఫంక్షన్ హాలులో సోమవారం ఉదయం 10: 30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్,రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్వాస్ రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యగుల సంఘం జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, మండల అధ్యక్ష కార్య దర్శులు జయతిర్థ, బాల్ రాజ్, రాములు, ఎమ్మె స్ కుమార్, సంగం నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరి గెలుపు కోసం బీజేపీ ఇంటింటి ప్రచారం



రాయపర్తి ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి):మండల కేంద్రం లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం గ్రామం లో గడప గడప ప్రచారం బిజెపి పార్టీ మండల ఎన్నికల కన్వీనర్ నూనె అనిల్ శనివారం మండల కేంద్రంలో ప్రతి గడపగడపకు వెల్లి ప్రచారంలో భాగంగా నూనె అనిల్ మాట్లాడుతూ దేశం లో ప్రజా నేత ఖర్మ యోగి నిరంతర శ్రామికుడు ప్రధాని నరేంద్ర మోదీ హవా నడుస్తుంది అని ప్రపంచ దేశాలు ఈరోజు మోదీ పాలనను కోరుకుంటున్నారు. 70ఏళ్ళ కాంగ్రెస్ చేయలేని ఎన్నో అభివృద్ధి పనులను బీజేపీ ప్రభుత్వం చేసింది అని సామాన్యుల కు సేవ చేసే పార్టీ బీజేపీ పార్టీ అని దేశం బాగుండాలంటే మరొకసారి మోదీ రావాలన్నారు. 400 సైట్లతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది అని సామాన్యులకు లాభం చేకూరెలా ఎన్నో పథకాలను అందించిన ఘనత మోదీ అని 500ల ఏళ్ల హిందువుల పోరాటాల, త్యాగల భవ్య మైన అయోధ్య రామమందిరం నిర్మించిన మహనీయుడు ప్రధాని నరేంద్రుడు కుటుంబం లో భాగస్వాములం కావాలని కోరారు అన్ని వర్గాలను సమన్యాయం చేసే ఘనుడు మోదీ గల అని బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించి మోదీ కి బహుమతి ఇవ్వాలని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ ఎనగందుల శ్రావణ్ కుమార్, ఓబీసీ మండల అధ్యక్షులు పెండ్యాల గణేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బండారి దినేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారె అశోక్, నాయకులు నరేష్, వెంకటేష్, రాకేష్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సివరేజీ లైన్ పనులు చేశారు.. రోడ్డు మరమ్మత్తు పనులు మరిచారు

యాకత్‌పురా,,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని లక్కీ హొటల్ వద్ద 5 నెలల క్రితం సివరేజీ లైన్ పనుల కోసం రోడ్డుని తవ్వారు. సివరేజీ లైన్ పనులు పూర్తి చేసి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో స్థానిక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించి నూతనంగా సీసీ రోడ్డు పనులు చేపట్టాలన్నారు.

# సివిల్స్ టాపర్ అనన్యరెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు



హైదరాబాద్,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): తాజాగా వెలువడిన సివిల్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో సత్తా చాటి మూడో ర్యాంకు సాధించిన పాలమూరు బిడ్డ డి. అనన్య రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. అనన్యరెడ్డితో పాటు ఆమె తల్లిదండ్రులను రేవంత్‌రెడ్డి సన్మానించారు. అనన్యరెడ్డి తొలి ప్రయత్నంలో సివిల్స్‌లో మూడో ర్యాంకు సాధించి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆమె ప్రతిభా రాష్ట్రానికి గర్వకారణమన్నారు. జీవితంలో ఆమె మరిన్ని ఉన్నత స్థానాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# మృతుడి కుటుంబాని పరామర్శించిన మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి ): మండలం కోలన్ పల్లి గ్రామానికి చెందినవ%శీ%గాల రాజు తండ్రీ వంగాల యాకయ్య ఇటీవల కొన్ని రోజుల క్రితం ఆనారోగ్యంతో బాధపడుతు మరణించగా ఆ కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు ,మాదటి సుదర్శన్ రెడ్డి,గజ్జి వెంకన్న, జక్కుల సారంగం,ఆరూరి సోమయ్య , తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ కు భారీ షాక్...

**- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు.**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సమక్షంలో కుత్బుల్లాపూర్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్లు తంగా లక్ష్మా రెడ్డి, కె.జైరాం, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రషీద్, సీనియర్ నాయకులు వల్లెపు కృష్ణ గౌడ్, మీర్జా రషీద్ బేగ్, ముప్వా రవికిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# పాడి రైతులందరికీ రుణాలు



అలంపూర్ ఏప్రిల్ 20 (వు దయం ప్రతినిధి) జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి పరిచేందుకు పాలు పోసేటటువంటి ప్రతి రైతులకు రుణాలను ఇవ్వనున్నట్లు డైరీ మేనేజర్ రాజు తెలిపారు. శాంతినగర్ హెరిటేజ్ డెయిరీ ఆద్వర్యంలో శనివారం అయిజ మండలం కేశవరం గ్రామంలో రైతులకు రూ. 5.80 లక్షల రూపాయల చెక్కులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ పై దాణా, మినరల్ మిక్చర్ ఇస్తున్నామని, అలాగే రుణాలు ద్వారా కొనుగోలు చేసిన పాడి పశువులకు ఇన్సూరెన్ కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్ర్యమంలో సూపర్ వైజర్ గజేందర్ రెడ్డి, రైతులు తిమ్మప్ప, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా షేక్ బాజీ బాబా నామినేషన్ దాఖలు.



ఖమ్మం ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి గా షేక్ బాజి బాబా శనివారం ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అధిక జనాభా కలిగిన ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ వర్గాలకు ప్రధాన పార్టీలు టికెట్ కేటాయించకపోవడం బాధాకరమని, ఆయా కులాల అస్తిత్వం నిలబెట్టడం కొరకు ఆయా పార్టీల ద్వంద నీతిని, నమ్మకద్రోహాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడానికి, రాజ్యాంగ పిత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించటం కోసం సామాజిక న్యాయం సాంఘిక గౌరవం ఆర్థిక సమానత్వం విద్యా వైద్య ఆరోగ్య రంగాలలో ప్రతి పౌరుడికి సకాలంలో అందే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి అమలుపరుస్తానని షేక్ బాజీ బాబా ఆయన పేర్కొన్నారు. దేశంలో రాష్టంలో కుల రాజకీయాలు పెట్రేగిపోయాయని, ఆదిపత్య కులాలే రాజ్యాన్ని ఏలుతున్నాయని,వారి కపట నీతిని ఎండ కట్టేందుకు, ఖమ్మం పార్లమెంట్ ప్రజల ఆశీస్సులతో అఖండ మెజార్టీతో గెలవబోతున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్లో ముస్లిం రిజర్వేషన్లు సమగ్రంగా అమలు జరిగేలా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యలపై విద్యార్థి సమస్యలపై పాలకులతో పోరాడి హక్కులు సాధించానని, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర సాధన మహోద్యమంలో ఎన్నో అవమానాలు అపనిందలు ఎదురైన లెక్కచేయకుండా రాష్ట్ర సాధన లక్ష్యంగా పనిచేశానన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ని గెలిపించాలి

## ఇంటింటి ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి)అయిజ మండలంలో జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రరెడ్డి, కార్యకర్తలు శనివారం చిన్న తాండ్రపాడు గ్రామంలో నాగర్‌కర్నూల్ బిజెపి పార్టీ అభ్యర్థి అభ్యర్థి భరత్ ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో ప్రతి ఒక్కరూ ఓటు వేసి వేయించి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 10 సంవత్సరాల అద్భుత పరిపాల గురించి వారి చేసిన సంక్షేమ పథకాల గురించి గ్రామాలలో వేసే సిసి రోడ్లు , డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, చెత్త సేకరణ ట్రాక్టర్లు, వీటితో పాటు దేశంలో 80 కోట్ల పేదలకు ఉచితంగా 5 కేజీల బియ్యం, అదేవిధంగా 10 కోట్ల మందికి ఉచితంగా ఉజ్వల గ్యాస్, స్వచ్ఛభారత్ కింద టాయిలెట్లు, పి ఎమ్. విశ్వకర్మ,అదేవిధంగా దేశ భద్రత విషయంలో రాజలేని పోరాటం, విదేశాంగ విధానం చాలా అద్భుతంగా ఉందని అన్నారు. 500 సంవత్సరాల రామాలయం నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాఖరుద్దు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి కింద పేద రైతులకు ఏట 6వేల రూపాయలు, ఎరువులకు ఏటా 3 లక్షల కోట్లకు పైగా సబ్సిడీ, గత పది సంవత్సరాలు నుంచి దాదాపు అన్ని పంటలకు రెట్టింపు ధర అయినదని, ఉపాధి హామీ కూలీలకు 301 దినసర కూలి అయిందని ఇలా కార్మికులకు, కర్షకులకు , మహిళలకు, విద్యార్థులకు, ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు అయిందని తెలిపారు. మన దేశం శరవేగంగా ముందుకు వెళుతుందని ఇంకా మిగిలిన పనులు పూర్తి చేయాలంటే, మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ గెలవాలని బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. మిగిలిన పనులు పూర్తి చేయడంతో పాటు అదేవిధంగా రానున్న 1000 ఏళ్లకు కావలసినటువంటి ప్రణాళిక ప్రధానమంత్రి మోడీ సిద్ధం చేస్తున్నారని బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు భీం సేన్ రావు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు తుంకుంట అంజి, కురవపల్లి భీమన్న, రమేష్, సతీష్, బింగి దొడ్డి నరసింహులు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో మూడవ రోజు ఆరు నామినేషన్లు









రంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి మూడవ రోజైన శనివారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మహమ్మద్ సలీం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ అభ్యర్థిగా (1) సెట్ మరియు స్వతంత్ర అభ్యర్థిగా (1) సెట్ నామినేషన్ సమర్పించారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా ఇసరి సూర్యప్రకాష్ రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా తోట్ల రాఘవేందర్, స్వతంత్ర అభ్యర్థిగా అంజనేయులు నీరటి, ప్రజా వెలుగు పార్టీ అభ్యర్థిగా టి.దుర్గ ప్రసాద్ లు ఒక్కొ సెట్ చొప్పుననామినేషన్ వేశారని వివరించారు. కాగా, మొదటి, రెండవ, మూడవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం పదకొండు మంది అభ్యర్థులు పన్నెండు నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి శశాంక తెలిపారు.

## ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పులిపాటి రాజేష్

జహదూర్‌పురా, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిపాటి రాజేష్ శనివారం తన నామినేషన్ ను దాఖలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బహదూర్ పురా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన రాజేష్ తాజాగా ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కాగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి అధికారికంగా అభ్యర్థిని ఇప్పటి వరకు ఖరారు చేయలేదు.

# వారంలో రెండు రోజులు ప్రజల వద్దకు పోలీస్ అధికారులు, సిబ్బంది

## జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి)వారంలో రెండు రోజులు గ్రామాలలో ప్రజల చెంతకు పోలీస్ అధికారులు, సిబ్బంది సోమవారం 22వ తేదీ నుండి డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సిసి కెమెరాల ఉపయోగాలు, రైతులకు ఆర్థిక అంశాల పై అవగాహన కార్యక్రమాలును నిర్వహిస్తారని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గ్రామాలలో జరిగే అవగాహనా కార్యక్రమాలకు ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. సోమవారం నుండి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వారానికి రెండు గ్రామాలలో ప్రజల వద్దకు పోలీస్ అధికారులు, సిబ్బంది వెళ్లి గ్రామాలలో ఉన్న శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యల గురించి తెలుసుకోవడంతో పాటు ఆపద సమయంలో ఉపయోగించాల్సిన డయల్ -100, సైబర్ నేరాల గురించి, పోక్సో కేసుల నమోదు, పర్యవసనం, ట్రాఫిక్ నియమాలు, ఎన్ డి పి ఎస్, రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగించుకోవాల్సిన లోన్స్ గురించి కమ్యూనిటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఇట్టి కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయులని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. అందులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ లో వారానికి రెండు రోజులు ఎంపిక చేసిన గ్రామాలు, పట్టణ కాలనీలలో మూడు రోజులు ముందుగానే సమచారం అందించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డయల్ -100 వినియోగం ప్రజలకు అత్యవసర సమయంలో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100 వినియోగం గురించి, ఆయా గ్రామాలలో ఇప్పటి వరకు పోలీస్ స్టేషన్ కు ఎన్ని డయల్ -100 కాల్స్ వచ్చాయి, వాటినీ ఉపయోగించడం ద్వారా పోలీస్ సహాయం ఎలా పొందుతారు వంటి అంశాల గురించి అవగాహన కల్పిస్తారు.

**ట్రాఫిక్ నియమాలు...**

రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలు, ముఖ్యంగా జాతీయ రహదారికి అప్రోచ్ గా ఉన్న గ్రామాలలో స్పీడ్ బ్రేకర్స్, లైటింగ్, సైన్ బోర్డ్స్ ఆవశ్యకత, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు దగ్గరలో ఉన్న వారు అందించాల్సిన ఫస్ట్ రిస్పాన్స్ చికిత్స గురించి, గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాల్సి విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీల గురించి, విత్ ఔట్ హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే పరిణామాల గురించి, అలాగే సిసి కెమెరాల ఉపయోగం గురించి అవగాహన కల్పించబడును.

**పోక్సో కేసులు...**

మైనర్ బాలికలను వేధించడం ద్వారా చట్టపరంగా తీసుకుంటున్న చర్యలు, నమోదు అయ్యే పోక్సో కేసుల నమోదు, నేరం రుజువు అయితే నిందితులకు పడే శిక్షలు, బాధితులకు భరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది.

**సైబర్ నేరాలు...**

సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించడం, ఎన్ సి ఆర్ పి పోర్టల్ లో లో పిర్యాదు చెయ్యటం గురించి, సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం) ద్వారా అడ్వటేజ్మెంట్ , ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ ద్వారా సైబర్ నేరాలకు గురవుతున్న అంశాల గురించి సైబర్ వారియర్స్ చేత అవగాహనా కల్పించబడును.

మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి...

దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవడం గురించి, వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు ప్రయాణించడం గురించి తద్వారా జరిగే దుష్ఫలితాల గురించి సంబంధిత పోస్టర్స్ ను ఆయా ప్రదేశాలలో అంటించి అవగాహన కల్పించబడును.

రైతులకు ఫైనాన్షియల్ అవేర్నెస్...

బ్యాంకు ఖాతాల ఉపయోగం, వ్యవసాయ సంబంధిత లోన్స్ పొందుట గురించి అవగాహన కల్పించబడునని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి) వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ అన్నారు. శనివారం మక్తల్ మండలం టేకులపల్లి క్యాచ్ వార్ గ్రామాలలో పర్యటించి త్రాగునీటి సరఫరాపై పరిశీలించారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన బోర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు పగడ్బందీగా నిర్వహించాలి...

## ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి...
## పార్లమెంటు నియోజకవర్గం వ్యయ పరిశీలకులు డిఎం నింజే
## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



జగిత్యాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం వ్యయ పరిశీలకులు డిఎం నింజే అన్నారు శనివారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారిణి జిల్లా కలెక్టర్ తో కలిసి వివిధ ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం అయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని మాడల్ కోడ్ అమలు పరచాలన్నారు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలన్నారు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన అన్ని టీమ్ లను ఏర్పాటు చేశామని అధికారులు సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని వివరించారు అనంతరం జిల్లా మానిటరింగ్ సెల్ కంట్రోల్ రూం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ లను ఆయన పరిశీలించారు ఈకార్యక్రమంలో జగిత్యాల కోరుట్ల ఆర్డీఓ లు మధుసూదన్ ఆనంద్ కుమార్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ డిప్యూటీ సీఈఓ రఘువరన్ ఇన్ కమ్ టాక్స్ అధికారులు ఏఈఓ లు తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# సాలయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఆర్థిక సహాయం అందజేసిన. దైద రవీందర్



నకిరేకల్ ఏప్రిల్ 20 (వుదయం విలేఖరి) నకిరేకల్ మండలంచందుపట్ల గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త' కొత్తపెల్లి సాలయ్య అనారోగ్యతో మృతి చెందడంతో వారి మృతదేహానికి కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి వారి దహన సంస్కారాలకు 5000 రు.ఆర్థిక సహాయం అందించిన వారి కుటుంబానికి మనోధైర్యం కలిగి ఉండాలని చెప్పిన దైద రవీందర్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో. చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు మలిగి రెడ్డి రంగారెడ్డిమండల కాంగ్రెస్ పార్టీ %బాజ% సెల్ అధ్యక్షుడు కొత్త పెల్లి సైదులు కొప్పు సత్తయ్య గౌడ్. జిల్లా బాబు. జిల్లా ప్రభాకర్. మాగి సైదులు. జిల్లా వెంకన్న. రాజు. చంటి. నాగరాజు. రాములు. వెంకన్న. శీను. కార్తీక్. గోపి.నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## బిమండల అధ్యక్షులు రాచకొండ గోపి గౌడ్



కేతపల్లి ఏప్రిల్ 20 (వుదయం విలేకరి)కేతపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం చెరుకుపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ అధ్యవర్యం లో ఇంటింటి ప్రచారంలో బీజేపీ కి ఓటు వేసి %ణ=%.బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలి అని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో. %హాదీజ% మోర్చా మండల అధ్యక్షులు పగిల్ల దామోదర్ చెరుకుపల్లి బీజేపీ నాయకులు ఉపేందర్ పులుసు రాజు పెద్దబాస్కా నాగరాజు లింగాల భరత్ మల్లెబోయిన సురేష్ పెద్దబాస్కా నాగార్జున్ పోకల రమేష్ పెద్దబాస్కా రమేష్ మర్రి నర్సింహా గుండెపూరి కృష్ణ మండల నాయకులు గోలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నక్క కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన గుండవెణి చిన్నక్క ఇటీవల మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి స్వగృహానికి వెళ్లి చిన్నక్క కుమారులు గుండవేణి రాజలింగం గుండవేణి గణేష్ లను పరామర్శించారు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం తదితరులు పాల్గొన్నారు

# మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా కోవూరి నామినేషన్ దాఖలు




మెదక్ ఏప్రిల్ 20: మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంలో కోవూరి సత్యనారాయణ గౌడ్ మీడియా సమక్షంలో మాట్లాడుతూ స్వాతంత్రం సాధించుకొని 75 సంవత్సరాలు గడిచినా కూడా రాష్ట్రాలకు అప్పు పెరిగిపోతుందే గాని ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదని, స్వాతంత్ర సమరయోధులు కలలు కన్న రాజ్య స్థాపన కోసం , ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం మెదక్ పార్లమెంట్ లోని నర్సాపూర్, మెదక్ ,సంగారెడ్డి ,పటాన్చెరు, దుబ్బాక, గజ్వేల్ , సిద్దిపేట్ ప్రతి నియోజకవర్గంలో ప్రచారం చేసి ప్రజల ఆశీర్వాదం పొంది , ప్రజా బలంతో మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఈ ప్రజాక్షేత్రంలో ప్రజలు మార్పు కోరుకుంటూ కొత్త నాంది పలుకుతారని తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా వై శ్రీనివాస్ గౌడ్, డాకూర్ సుధాకర్, వై విగ్నేష్ గౌడ్, కోవారి శ్రీనివాస్ గౌడ్ మరియు మెదక్ పార్లమెంట్ ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 74వ జన్మదిన వేడుకలు ..



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో గల నాగులమ్మ దేవాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ అనంతరం మానుక ప్రవీణ్ మాట్లాడుతూ నేషనల్ ఫ్రంట్ చైర్మన్ బాధ్యతలు చేపట్టి తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి హైదరాబాద్ సిటీ డెవలప్మెంట్ కార్యక్రమం చేపట్టి దాని ద్వారా సైబర్ టవర్స్ హైటెక్ సిటీ శిల్పారామం నక్లెస్ రోడ్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఇవే కాకుండా ప్రపంచంలో ఉన్న ముఖ్యమైన సాఫ్ట్వేర్ కంపెనీలు అన్ని హైదరాబాద్ కి తెప్పించి ఎంతో మందికి ఐటి ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదని కొనియాడారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రాజ గణేష్ మహదేవ్ అంజయ్య గంగుల్ షేక్ నజీర్ మోహిత్ బాదం మోహన్ తెలుగు మహిళా నాయకురాలు చిలువేరి మల్లేశ్వరి సదువాసుల జ్యోతి శాంత దివ్య పద్మ విజయ రాణి సరిత తదితరులు పాల్గొన్నారు

## ఉప విద్యాశాఖ కార్యాలయం ముందు నిరసన

రాజేంద్రనగర్, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): బండ్లగూడ మండల పరిధిలో ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణా నాయక్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ, ఎం. వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండ్లగూడ ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణా నాయక్ మాట్లాడుతూ. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు.

## మెడికల్ క్యాంపు ప్రారంభించిన మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి సతీమణి

మల్కాజ్‌గిరి, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబీర్ లేక్ వాకర్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రసాద్ హాస్పటల్ వారు మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును శనివారం పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజని లక్ష్మారెడ్డి ప్రారంభించినారు.

# ప్రమాదవశాత్తు మరణించిన వలస కూలి కుటుంబాన్ని ఆదుకోవాలి

## సిఐటియు డిమాండ్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి) ఊట్కూరు మండల పరిధిలోని పెద్ద గ్రామ వలస కూలి జిన్నారం చెన్నప్ప, నీరటి బాలప్ప లు కర్ణాటకలోని పని ప్రదేశాలలో పని చేస్తూనే ప్రాణాలు వదిలారని, వారి కుటుంబాలకు ఎలాంటి సహాయం అందివ్వలేదని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి వెంక ట్రామిరెడ్డి ,బలరాం తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ శనివారం జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.జిన్నారం చెన్నప్ప కర్ణాటక రాష్ట్రంలోని హాసన్ పట్టణంలో బీటి రోడ్డు పనులలో చేస్తుండగానే స్పృహ తప్పి పడిపోయి ప్రాణాలు వదిలారు, ఎలాంటి పోస్టుమార్టం లేకుండా పులిమామిడి గ్రామం కు చెందిన గుంపు మేస్త్రి వెంకటయ్య అడావుడిగా భౌతికకాయాన్ని పెద్ద జట్రం గ్రామం కు తరలించారు.

బాధిత కుటుంబముకు 10 లక్షల రూపాయలు గుంపు మేస్త్రి ఇస్తా అని పెద్దల సమక్షంలో ఒప్పుకొని ఒప్పంద పత్రం రాయించి నేటికి ఆరు నెలలు గడుస్తున్నా పైసా కూడా అందివ్వలేదు అన్నారు.నీరటి బాలప్ప ప్రమాదవశాత్తు కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ జిల్లాలో గదిగా పట్టణం నందు భవన నిర్మాణం పనులు చేస్తుండగా అనుమాన స్పదంగా మరణించారు. ఆయన మరణ విషయాన్ని భార్యకు సకాలంలో సమాచారం అందివ్వకుండాభౌతిక కాయని ఆసుపత్రికి తరలించిన తర్వాతనే ఆమెకి విషయం తెలిపారు .ఆ తర్వాత హుటాహుటిన పోస్టుమార్టం లేకుండానే పెద్ద జట్రం గ్రామానికి తీసుకొచ్చారు. శర మామూలే అన్నట్టు అదే గ్రామానికీ చెందిన గుంపు మేస్త్రి ముస్కే రాము గ్రామపెద్దల పంచాయతీలో లక్షన్నర ఒప్పుకొని అంత్యక్రియలను పూర్తి చేశారు .అత్యంత అన్యాయంగా వలస కార్మికులను అక్రమంగా తరలించకపోతున్నారని నాణ్యత లేని ఆహారం పెడుతూ అసౌకర్యంగా పరిసరాలలో ఆవాసం ఏర్పాటు చేసి వనులో మాదిరిగానే వని చేయించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు స్పందించి వలస కూలీలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న గుంపు మేస్త్రీల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని, మరణించిన కార్మికుల కుటుంబంలో చిన్న పిల్లలకు మంచి విద్యను అందించాలని అందుకు వారిని గురుకుల పాటశాలలో చెర్పించాలని కోరారు.

# బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలి - రాధారపు మల్లేశం



యాదాద్రి భువనగిరి/ ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): మోత్కూరు మండలం పనకబండ గ్రామానికీ చెందిన 21వ బూత్ ఓటర్లు హైదరాబాద్ మేడిపెల్లిలో వృతి రీత్యా నివాసం ఉంటున్న వారిని కలిసి బిజెపి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరుతూ మేడిపెల్లి లో పనకబండ ఓటర్లను ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది మోడీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ మూడోసారి మోడీని ప్రధానమంత్రి చేయాలని రాబోయే రోజులలో భారతదేశం శక్తివంతమైన దేశంగా మోడీ తయారు చేస్తారని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోత్కూరు మండలం ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం గ్రామ శాఖ కార్యదర్శి కరిపోతుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు ప్రచారం నిర్వహించిన మాడవేణి నరేష్...

## అరవిందుని గెలిపించండి కేంద్రంలో మరోసారి మోడీ ప్రధానిగా చూద్దాం...



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 22వ వార్డు 157 158 159 వ బూతులలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మ అరవింద్ ని భారీ మెజార్టీతో గెలిపించి మరొకసారి కేంద్రంలో నరేంద్ర మోడీని ప్రధానిగా చూడాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఇట్టి ప్రచారంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ వార్డు కౌన్సిలర్ మాడవేణి నరేష్ బూత్ అధ్యక్షురాలు స్వప్న గజ్జి రంజిత్ ఇల్లుటపు నాగేంద్ర మహిళా మోర్చా గాలి లతా ముత్యాల లతా గడ్డం సంధ్య లో గడపగడపకు తిరిగి భారతీయ జనతా పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో మరొక్కసారి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా సహకరించాలని ప్రజలను కోరారు

# సిపిఎం నుండి భాజపా లో చేరికలు



పాలేరు ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామానికి చెందిన సిపిఎం ముఖ్య నాయకులు శనివారం నాడు బీజేపీ లో చేరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి అధ్వర్యంలో పార్టీ పార్లమెంటు క్యాంపు కార్యాలయంలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి వినోద్ రావు సమక్షంలో అద్దంకి గురున్నాథం, గోపి, మహేష్, సాయి, వెంకటేష్, హరి, సురేష్, ఉపేందర్, చైతన్య, మహేష్, నర్సింహా, వీరబాబు, హరికృష్ణ, శంకర్, ఏలూరి కిరణ్ మరియు 50 మంది యువకులు నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాలు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ లో చేరారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం కోసం కృషి చేయాల్సిందిగా వినోద్ రావు వారిని కోరారు. గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత వారి స్వలాభం కోసం చూసుకున్నారే కానీ జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఈసారి ఖమ్మంలో కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా నున్న రవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గారి ప్రభంజనం మాత్రమే కొనసాగుతుందన్నారు. గిరిజనులకు కేవలం బీజేపీ మాత్రమే న్యాయం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు భాన్య నాయక్, గజ్జెలశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



మర్రిగూడ, ఏప్రిల్ 20, (వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను తెదేపా శ్రేణులు మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాయి.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు దోమల వెంకటయ్య మాట్లాడుతూ దూరదృష్టి గల అరుదైన నేతల్లో చంద్రబాబు ఒకరని, ఆయన దార్శనికత, పాలనా దక్షత ఎందరికో ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, మండల కార్యదర్శి దేవరకొండ సత్తయ్య, మర్రిగూడ టౌన్ కార్యదర్శి నక్క రాములమ్మ, తాందారుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మునగాల శ్రీనివాసరావు, మార్నేని చిన్న, దండేట్ కార్ శ్రీనివాస్, మారగోని రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మందమర్రి బి ఆర్ ఎస్ నాయకులు



మందమర్రి,ఏప్రిల్ 20 (వుదయం విలేకరి):పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ని మర్యాదపూర్వకంగా వారి స్వగృహం ధర్మపురిలో కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ సీనియర్ నాయకులు ఎండి అబ్బాస్, బర్ల సదానందం,బడికిల సంపత్,మద్ది శంకర్,పల్లె నర్సింహులు, కనకం రవి, పూసల ఓదెలు, మొగురం శ్రీనివాస్, మజార్ సలావుద్దీన్,వేల్పుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో నిరంతరాయంగా పారిశుధ్ధ్య కార్యక్రమాలు జరగాలి.

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) మున్సిపాలిటీ లో పారిశుధ్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాలు నందు భూపాలపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణపై మున్సిపల్, సింగరేణి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు శాఖల మధ్య సమన్వయ లేకపోవడం వల్ల పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని అన్నారు. సింగరేణి సంస్థ పరిధిలోని అవాసాల్లో పారిశుధ్ధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత సంస్థదేనని స్పష్టం చేశారు. పారిశుధ్ధ్య. కార్యక్రమాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని, పారిశుధ్ధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి వ్యర్థాల సేకరణ జరగకపోతే అట్టి వ్యర్థాలు మురుగు కాలువల్లో వేస్తుంటారని తద్వారా మురుగునీరు నిల్వలు పేరుకుపోతాయని అన్నారు. మున్సిపల్. కమిషనర్ సోమవారం నుండి అన్ని వార్డుల్లో ద్వి చక్ర వాహనంపై పర్యటించి అన్ని వార్డులను తనిఖీ చేయాలని తెలిపారు. ఎక్కడైనా వ్యర్థాలు పేరుకు పోతే తక్షణమే నోటీస్ జారీ చేసి ఫైన్ విధించాలని ఆదేశించారు. రామప్ప కాలానికి వెళ్ళు మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయానని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిశుభ్రం చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి,పొడి వ్యర్థాలు సేకరించాలని, నిరంతరాయంగా జరగకపోవడం వల్ల అపరిశుభ్రత ఏర్పడుతుందన్నారు. వ్యర్థాలను ఆరుబయట వేస్తే జరిమానా విధించాలని అన్నారు. దుకాణాల ముందర వ్యర్థాలు వేయొద్దని వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేయాలని ఆయన సూచించారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పారిశుధ్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సింగరేణి అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ మా అందిస్తున్న "సలార్" సువర్ణావకాశం !!

## సినిమా చూడండి.. ప్రభాస్ నడిపిన బైక్ గెలుచుకోండి.. !

(సలార్ ఎస్ ఎం ఎస్ కాంటెస్ట్)




హైదరాబాద్,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): వెండితెర పైన యంగ్ రెబెల్ స్టార్ గా, బయట అందరికీ తెలిసిన డార్లింగ్ గా జాతీయంగా అంతర్జాతీయంగా ఒక సంచలనం సృష్టించిన ప్రభాస్ కథానాయకుడిగా నటించిన సంచలన చిత్రం "సలార్" సినిమాని స్టార్ మా తమ ప్రేక్షకులకు ప్రత్యేక కానుకగా ఈ నెల 21 న (ఆదివారం) సా. 5. 30 గం.లకు ప్రసారం చేస్తోంది. "సలార్" సినిమా ఒక అద్భుతం అయితే, ఈ సినిమా చూసేవారికి స్టార్ మా ఒక అద్భుతమైన అవకాశాన్ని ఇస్తోంది. అది %-% "సలార్" సినిమాలో ప్రభాస్ నడిపిన బైక్ ని గెలుచుకునే అవకాశం. ఈ సువర్ణ అవకాశం స్టార్ మా ప్రేక్షకులకు మాత్రమే. దీనికి ప్రేక్షకులు చేయాల్సిందల్లా "సలార్ బైక్ ఎస్ ఎం ఎస్ కాంటెస్ట్"లో పాల్గొనడమే. స్టార్ మా లో "సలార్" ప్రసారం అవుతున్న సమయంలో స్క్రీన్ లో ఎడమవైపు పైన బైక్ ఇమేజ్ ఎన్నిసార్లు కనిపించిందో... ఆ సంఖ్యని ప్రేక్షకులు పంపించాల్సి ఉంటుంది. "సలార్ బైక్ ఎస్ ఎం ఎస్ కాంటెస్ట్" లో పాల్గొనే పద్ధతి ఇది. %ూూూూ=% అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి, బైక్ ఎన్నిసార్లు కనిపించిందో ఆ సంఖ్య టైప్ చేసి , ం91 9222211199 నెంబర్ కి ఎస్ ఎం ఎస్ పంపాలి. షరతులు వర్తిస్తాయి.

# బాల్య మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రాయపర్తి ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి)మండల కేంద్రం చెందిన మచ్చ కుమార్ కుమారుడు మచ్చ రాజు గుండెపోటుతో మరణించగా ఆ విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు మచ్చ కుమార్ కుమారుని దశ దిశ కార్యక్రమంలో బాల్య మిత్రులందరికీ విచ్చేసి ఆ కుటుంబానికి బాల్య స్నేహితులందరూ అండగా నిలిచి 40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం అందజేసిన వారిలో గూడ రాజిరెడ్డి,ముద్రబోయిన సుధాకర్, ఎండి అక్బర్, ఎండి హుస్సేన్ ,అమర్నాథ్, ల్యాతాకుల శ్రీనివాస్ రెడ్డి ,అయితలక్ష్మణ్, జంపాల మధు, చిక్కొండ రవీందర్, సిరికొండ రాజిరెడ్డి , గట్టుమల్లు, సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల వడగండ్ల వానతో జాల లో 57 ఎకరాల పంట నష్టం

## - ప్రాథమిక అంచనా నివేదిక సమర్పించిన ఏవో మాధవి బృందం



యాదాద్రి భువనగిరి / రాజాపేట, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): రాజపేట మండలం జాల గ్రామ రెవెన్యూ పరిధిలో ఈదురు గాలుల వడగండ్ల వానతో 57 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారిని మాధవి తెలిపారు.

శనివారం పంట నష్టం అంచనా వేసేందుకు ఏవో బృందం క్షేత్ర పరిశీలన చేశారు. 30 ఎకరాల వరి, 27 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగిందని ప్రాథమిక సర్వేలో తేలిందని ఏవో చెప్పారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు చెప్పారు.

# యువతి అదృశ్యం కేసు నమోదు



నిజాంసాగర్, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన కర్రోళ్ల హేమలత ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదని హేమలత తండ్రి భూమయ్య నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా భూమయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన కుమార్తె ఈనెల 20వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లిందని తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల వారి ఇళ్ళతో పాటు తమ బంధువుల ఇళ్లలో వెతికిన ఆమె ఆచూకీ లభించలేదని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు హేమలతకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



కేతేపల్లి ఏప్రిల్ 20 (వుదయం విలేఖరి)కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన పిట్టల గట్టయ్య కుమారుడి భూపతి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ గుత్తా మాధవరెడ్డి మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరెడ్డి సుమన్ రెడ్డి. మెరుగుమల్ల బిక్షం గాదరి సతీష్ లింగంపల్లి ఇంద్రయ్య రవి కొండ కృష్ణ గుండెబోయిన సైదులు కొనతం నాగరాజు భయ్యా శ్రావణ్ ఈద్దయ్య గాదరి జంపన్న నాని సైదులు నవీన్ అభి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన భారాస నాయకులు వర్కాల వెంకటేష్



మర్రిగూడ, ఏప్రిల్ 20, (వుదయం ప్రతినిధి): సరంపేట గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేష్, తన ముఖ్య అనుచరులతో స్థానిక జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి ఆధ్యర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి సముచిత గౌరవం ఇస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వర్కాల వెంకటేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిల పనితీరు నచ్చి కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు.

# నివేదిత వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన తిరుమల గంగాధర్



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన తిరుమల లక్ష్మి మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కుటుంబ సమేతంగా రేగుంటలోని నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం అన్నదానం చేశారు ఆశ్రమంలోనే వృద్ధులకు అన్నదానంతో పాటు పళ్ళు సీట్లు కూడా పంపిణీ చేశారు అలాగే కోరుట్ల పట్టణంలోని అనాధలకు హెల్ప్ లైన్ సొసైటీ ఆధ్వర్యంలో గంగాధర్ కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని పుడుగుర్తి గ్రామంలో శనివారం పరిగి ఎమ్మెల్యే ఆదేశానుసారం చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడటంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర కీలకం

## నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం




నారాయణపేట టౌన్ ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి)కోర్ట్ లో చార్జి షీట్ వేసిన ప్రతి కంటేస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు, పై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు.

కేసుల నమోదు అయి కోర్ట్ లలో చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాలసిన జాగ్రతలపై ఎస్పీ యోగేష్ గౌతమ్ కోర్ట్ డ్యూటీ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ముందుగా నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ శిక్ష పడటంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, కోర్టు డ్యూటీ అధికారులను, పి పి లను ఎస్పీ అభినందించి రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక వైద్య ఆధారాలను సేకరించి వాటి సరైన పద్దతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుంది అని సూచించారు. తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపోందించాలని అన్నారు. ముఖ్యంగా నేరస్థులకు శిక్ష పడటం ద్వారా భాధితలకు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు. నేరానికి పాల్పడిన నేరస్థుడికి కనీసం ఆరునెల నుండి ఒక సంవత్సరం లోపైన శిక్షపడటం ద్వారా నేరస్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని. అందరు సంబంధిత నేరం గురించి మర్చిపోక ముందే నేరస్థుడికి శిక్షను విధించడం ద్వారా నేరస్థులకు నేరాలు చేయాలంటేనే బయపడుతారని అన్నారు. సాక్షుల వివరాలు నిందితులకు షేర్ చేయకుండ జాగ్రత్తపడాలని, ఏదైనా కేసు ట్రయల్స్ కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్ -2 స్టేట్మెంట్ చదివి వినిపించాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు అయినప్పుడు ఇన్వెస్టిగేషన్ అధికారులు పార్ట్ -2 స్టేట్మెంట్ వ్రాసే క్రమంలో మ్యాటర్ సాగదీయకుండా కావాల్సిన పాయింట్స్ వచ్చే విదంగా సాక్షుల మాండలిక భాష లోనే వ్రాసే టట్లు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటి రోజే సీజర్ ప్రాపర్టీ నీ కోర్టు లో ప్రొడ్యూస్ చేసేటట్లు చూసుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ప్రాపర్టీ రిజిష్టర్ ను మెయింటైన్ చేయాలనీ ఆదేశించారు. కాంటెస్టెడ్ కేసుల ప్రతి దశను ఎప్పటికప్పుడు ఎస్సై లకు, ఇన్స్పెక్టర్ లకు తెలియజేయాలని, కోర్టు డ్యూటీ అధికారులు, లైసనింగ్ అధికారులు, ఎస్ హెచ్ ఓ లు సమిష్టిగా పని చేసి శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే కోర్ట్ డ్యూటీ అధికారులు బాగా పని చేస్తే అవార్డులు రివార్డులు వస్తాయని, విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే మెమోలు కూడా వస్తాయని, ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి జిల్లా కు, పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డీఎస్పీ మహేష్ , ఐటీ కోర్ ఎస్ ఐ సునీత, అన్ని పోలీస్ స్టేషన్ల కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): మోత్కూరు మున్సిపాలిటీ సుందరయ్య కాలని లో ప్రచారం చేయడం జరిగినది శనివారము రోజున మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం సుందరయ్య కాలనిలో ఇంటింటికీ వెళ్లి సుత్తె కొడవలి గుర్తు పై ఓటు వేసి జహంగీర్ ను గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే వ్యక్తి జహంగీర్ ను గెలోపించుకోవడం ప్రజలకు ఎంతో అవసరం అని అన్నారు 35 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రజలే జీవితంగా భావించారు ఈ ఎన్నికల్లో అభ్యర్థులుగా ముందుకు వస్తున్నా కాంగ్రెస్ బి ఆర్ ఎస్, బిజెపి అభ్యర్థుల యొక్క చరిత్ర ఏమిటో ప్రజలందరూ ఒక్క సారి ఆలోచించాలి అని అన్నారు ప్రజల కోసం అలాంటి వ్యాపారాలు వ్యాపకాలు లేకుండా పోరాడుతున్న వ్యక్తి జహంగీర్ కు ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ , పట్టన కార్యదర్శి పురపాటి రాములు, కందుకూరు నరసింహ,మెతుకు అంజయ్య, తీగల సావిత్రి , గుండు లక్ష్మి , తహర, కళ్యాణి, శోభ , మంగమ్మ , స్వరూప , భక్కయ్య , మమత , అంజమ్మ , తదితరులు పాల్గొన్నారు..

# మండల కేంద్రంలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

జన్నారం,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిది) మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టి జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టి మంచిర్యాల జిల్లా అదికార ప్రతినిది పులిశెట్టి శ్రీనివాస్ అద్వర్యంలో మండలకేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి అద్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు పేద,,బడుగు బలహీన వర్గాల అబివృద్దికి అహర్నిశలు కృషిచేశారని అదేవిదంగా రాష్ట్రంలోని యువత ఉపాది కొరకు రాష్ట్రంలో అనేక సంస్థలు స్థాపించి యువతకు ఉపాది కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి ప్రధాన కార్యదర్శి ఉప్పుల విజయ్,బీసి సెల్ అద్యక్షులు గొల్లపల్లి ప్రసాద్,మండల యువత అద్యక్షులు ముత్యంపల్లి నవీన్,నాయకులు బండారి



రాయలింగు,కట్ట నాగరాజు,నారోజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో గురుకుల సీట్లు సాధించిన కిడ్స్ హెూమ్ ప్లే స్కూల్

అలంపూర్ ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) అయిజ మండల కేంద్రంలోని కిడ్స్ హెూమ్ ప్లే స్కూల్ 5వ తరగతి గురుకుల ఫలితాలలో సరికొత్త రికార్డ్ సాధించింది. 2024 ఫిబ్రవరి 24 న జరిగిన 5వ తరగతి గురుకుల ఎంట్రన్స్ లో 25 సీట్లతో సరి కొత్త ప్రభంజనం సృష్టించింది. 34 మంది విద్యార్థులు గురుకుల పరీక్షకు హాజరుకాగా 25 మందికి ఫేజ్ %×% లో సీట్లు సాధించారని, ఫేజ్ %××% లో మరికొన్ని సీట్లు వచ్చే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండల స్థాయిలో మంచి కోచింగ్ ఇచ్చి ఇన్ని సీట్లు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారని, అలాగే నవోదయ కేంద్రీయ విద్యాలయం ప్రవేశ పరీక్షలో ఒక విద్యార్థి సీటు సాధించాడని కరస్పాండెంట్ ఆర్.మేఘన తెలిపారు. రికార్డ్ స్థాయిలో సీట్లు సాధించటానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గురుకుల ఫలితాలలో సత్తా చాటిన కామన్ పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



జన్నారం,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) మండలంలోని కామన్ పల్లి లో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఏంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రోజున ప్రకటించిన గురుకుల ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఐదవ తరగతిలో ప్రవేశానికి పరీక్ష రాయగా ఆ ఫలితాలలో తమ పాఠశాల నుండి కామెర హరిప్రియ,జునుగురు సంజన,తోకల హరిప్రియ,దుర్గం వైష్ణవి,జాడి దీక్ష శ్రీ,మోదంపల్లి చందు అను విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నవోదయ, గురుకులాలకు కోచింగ్ ఇస్తూ ఫలితాలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిస్తూ ఆయా పరీక్షలలో సీటు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాధికారి ఎన్ విజయ్ కుమార్,సిఆర్పి శేఖర్,ఉపాధ్యాయుడు షఫీక్,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బీ.రాజన్న,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్



కరీంనగర్, ఏప్రిల్20(వుదయం ప్రతినిధి):కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇందులో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు.

# గ్రామ వికలాంగుల కమిటీ ఎన్నిక

పరిగి, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో దోమ మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు చుక్కయ్య ఆధ్వర్యంలో మోత్కూరు గ్రామ వికలాంగుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ అధ్యక్షునిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా అంజి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు చుక్కయ్య తెలిపారు.

# ఎన్నికల నిబంధనలను అందరూ పాటించాలి

## : తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి



జన్నారం,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని ఇంధనపల్లి గ్రామ చెక్ పోస్ట్ వద్ద పలు వాహనాలను తనిఖీ చేశారు. ఎంపీ ఎన్నికల నేపద్యంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని అందరూ ఎన్నికల నియమాలను పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కు భారీ మెజారిటీ అందివ్వాలి

## -ఇన్చార్జి వేణుగోపాల్ యాదవ్



యాదాద్రి భువనగిరి / రాజాపేట, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందివ్వాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నియోజకవర్గ ఇన్చార్జి వేణుగోపాల్ యాదవ్ కోరారు. శనివారం రాజాపేట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల నాయకులు కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి

## అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప



అలంపూర్ ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి )అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఎంపీ ఎన్నికల అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జి దేవర మల్లప్ప ఐజ మండలం ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులతో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా, మీ ఆలంపూర్ ప్రాంతం బిడ్డగా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, మాజీ ఐపీఎస్ అధికారిగా, గురుకులాల కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి సుపరిచితులుగా ఉన్నారని, అలాంటి వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని అన్నారు. అయిజ మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాలను ప్రజలకు వివరిస్తూ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం కష్టపడి పనిచేసి భారీ మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ మాజీ జడ్పటిసి హనుమంతు నాయుడు, దొడ్డి సిందనూరు
మాజీ సర్పంచ్ శివ కుమార్, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్, బింగిదొడ్డి ఎంపీటీసీ చిన్న రాముడు, బీఆర్ఎస్ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సీతారాముల రథోత్సవం





కుకునూర్ పల్లి 20ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):కుకునూర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ రామ నవమి పర్వదిన ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన గరుడ సేవా రథోత్సవం కన్నుల పండువగా సాగింది. ఉదయం 6 గంటలకు గోదాసమేత రామాలయం నుండి రామలక్ష్మణుల సీతా మాతల విగ్రహలను గరుత్మంతుని వాహనం పై రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహిళలు మంగళహరుతులతో దేవతా మూర్తుల కు స్వాగతం పలుకుతు మెక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం లో మాజీ సర్పంచ్ బోడపట్ల అయిలం యదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవం లో మాజీ ఎఫ్ డిసి చైర్మెన్ వంటెర్ ప్రతాప్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మెన్ పిష్క అమరెందర్, జిల్లా ఆర్యవైశ్య సమఘం అధ్యక్షుడు కాసం నవీన్ పి ఎన్ ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరెందర్, ఎం పి టి సి బురమైన భూములు గౌడ్ , గౌటి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# మోటకొండూరు మండలం నుండి అత్యధిక మెజార్టీ అందించాలి

## – టీ పి సీ సీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మోటకొండూరు మండలం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని, ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్, టీ పి సీ సీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, అధ్యక్షులు, బూత్ ఏజెంట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 43 వ సంస్మరణ దినం సందర్భంగా ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళులు విప్లవ జోహార్లు





కాసిపేట ఏప్రిల్ 20 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని దేవాపూర్ కేంద్రంలో గల కొమురం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ కాసిపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన రైతాంగ పోరాటంలో అసువులు బాసిన అమరులకు 43 వ సంస్మరణ దినం సందర్భంగా ఇంద్రవెల్లి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు ఈ ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడ జంగు నాయకపోడు సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల బాపు ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వి. కిషన్ తుడుం దెబ్బ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేంద్రం హన్మంతు తుడుం దెబ్బ మండల కమిటీ గౌరవ అధ్యక్షులు ఆత్రం జంగు తుడుం దెబ్బ మండల కమిటీ అధ్యక్షులు సంద్ర భూమయ్య నాయకపోడ్ సేవా సంఘం నాయకులు తత్ర భీంరావు రెడ్డి లక్ష్మణ్ ఆదివాసి నాయకులు సోయాం సురు మడావి ధర్మారావు తొడసం సురేష్ సోమని పోశక్క యూత్ నాయకులు సీడం జగన్ పంద్రం విజయ్ కేర్సెంగ రవి సిడం సంతోష్ కోవ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# చామాపూర్ ప్రాథమిక పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక




యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): ప్రతి సంవత్సరం గురుకుల ఫలితాలలో 90% అర్హత సాధిస్తున్న చామాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఈ సంవత్సరం గురుకుల ఫలితాల్లో 9 మంది విద్యార్థులు ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ రాయాగా ఏడుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం జరిగింది. విద్యార్థులు దృఢ సంకల్పంతో ఇంకా ముందుకు వెళ్లాలని శుభాకాంక్షలు తెలియజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్స్, ప్యాడ్స్ అదేవిధంగా అప్లికేషన్లు ఉచితంగా అందించినటువంటి యెల్లంల సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత కుమారి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలో సత్తాచాటిన రబింద్రా విద్యార్థులు




ముధోల్ ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): మండల కేంద్రమైన ముధోల్ లో ని రబింద్రా పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచినట్లు పాఠశా ల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ శనివారం తెలిపారు.ఇటీవల విడుదలైన గురుకుల ప్రవేశ పరీక్షల్లో 35 మందికి పైగా విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. మొదటి దశలోనే పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్,చైర్మన్ భీమ్రావు దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుజన సాహిత్య అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ గా షానూర్




యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ జాతీయ కార్యాలయంలో శనివారం రోజున జరిగిన రాష్ట్ర సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ గా విద్యావేత్త ప్రముఖ, జర్నలిస్టు మహమ్మద్ షానూర్ కీ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ వారు మాట్లాడుతూ దేశంలో బహుజన సాహిత్య అకాడమీ దేశంలో గుర్తింపు పొందిన సంస్థ అని 8దేశాల్లో మరియు 28 రాష్ట్రాల్లో, ఈ బహుజన సాహిత్య అకాడమీ పని చేస్తుందని, ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలు ఉన్న కవులు, కళాకారులు విద్యావేత్తలు సామాజిక కార్యకర్తలు, ఉన్న ప్రతిభను, సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంస్థ ద్వారా అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్న సేయింట్ జర్జీ స్కూల్ భావన నిర్మాణాన్ని కూల్చి వేయాలి.



కరీంనగర్, ఏప్రిల్20(వుదయం ప్రతినిధి):అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కొత్తపల్లి కమిటీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్న సేయింట్ జార్జీ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం అనుమతుల పై సమగ్ర విచారణ చేయాలనీ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత, ప్రశాంత్ కుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ బిల్డింగ్ నిర్మాణంలో పెంట్ హౌజ్ కు అనుమతి లేదని, స్కూల్ చుట్టూరుగా నిర్మాణం చేసిన ప్రహరీ గోడలకు, స్విమ్మింగ్ ఫుల్ కు అనుమతులు లేవని ఆరోపించారు. మున్సిపల్ అధికారులకు అన్ని తెలిసే జరుగుతున్న చూసి చూడనట్లు వ్యాహరిస్తున్నారని ఆరోపించారు. కమీషనర్ ఏకంగా అన్నింటికీ అనుమతులు ఉన్నాయని అంటున్నారు మా పార్టిగా మేము చెప్పక అవును వాటికీ లీనట్లు ఉన్నది పరిశీలిన చేస్తాము అన్నారు. మున్సిపల్ కమీషనర్, విద్యాసంస్థ యజమాని కుమ్మక్కు అయ్యారని విమర్శించారు. సేయింట్ జర్జీ స్కూల్ బిల్డింగ్ అన్ని నిర్మాణాలపై సమగ్ర విచారణ చేయాలనీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని యెడల అటు స్కూల్, మున్సిపాలిటీ ముందు రెండు చోట్ల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రాజిరెడ్డి, అఖిల్ పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు







కరీంనగర్, ఏప్రిల్20(వుదయం ప్రతినిధి):కరీంనగర్ ఎంపి స్థానానికి పోటీ చేసేందుకు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు, జమ్మికుంటకు చెందిన రాపోల్ రామ్ కుమార్ భరద్వాజ్ నామినేషన్లను దాఖలు చేశారు.

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మూడు రోజుల్లో మొత్తం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# అసదుద్దీన్ గెలుపు కోసం అమెరికాలో అహ్మద్ హుస్సేన్ ప్రచారం




కరీంనగర్, ఏప్రిల్20(వుదయం ప్రతినిధి):హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎంఐఎం అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం అమెరికా లో ప్రచారం చేశారు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ.. అమెరికాలోని చికాగో నగరంలోని ఆయేషా మస్జిద్ లో శుక్రవారం నమాజ్ అనంతరం గులాం అహ్మద్ ప్రవాస హైదరాబాదీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అమెరికాలోని చికాగో నగరంలో ప్రవాన హైదరాబాదులు ఎక్కువగా ఉండే ప్రాంతంలో గులాం అహ్మద్ హుస్సేన్ పర్యటించారు. హైదరాబాద్లో ఉన్న తమ బంధు, మిత్రులకు ఫోన్ ద్వారా ఎంఐఎం పార్టీకి ఓట్లు వేయమని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జుమా నమాజ్ లో ఆయేషా మస్జీదులో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు దువా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను త్వరలో హైదరాబాద్ చేరుకుంటానని గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు 10 రోజులపాటు తమ అధినేత గెలుపు కోసం ఎవరికి వీలైనన్ని రోజులు వారు హైదరాబాద్ వచ్చి ప్రచారం చేయాలని కనీసం పది రోజులు పార్టీ విజయం కోసం ప్రచారంలో పాల్గొనాలని కరీంనగర్ నగరంతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ లను, కౌన్సిలర్లను, పార్టీ నగర, పట్టణ కమిటీల బాధ్యులను, ముఖ్య, కార్యకర్తలను, నాయకులను గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

# కన్వేయన్స్ డ్రైవర్లకు వెంటనే సి యం పి ఎఫ్ అమలు చేయాలి సి ఐ టి యు



మందమర్రి ,ఏప్రిల్ 20 (వుదయం విలేకరి): మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కన్వియన్స్ డ్రైవర్లు సిఐటియు పోరాటాల కృషికి చైతన్యవంతులై యూనియన్ లోకి రావడం జరిగింది. డ్రైవర్లకు సిఐటియు యూనియన్ నాయకులు సంకే రవి, అల్లి రాజేందర్, దూలం శ్రీనివాసులు కండువలు కప్పి యూనియన్ లోకి సాధారణంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను చైతన్యవంతులను చేసి, ఐక్య పోరాటాలను నిర్మించి హక్కులను సాధించడమే సిఐటియు లక్ష్యం అని తెలియజేశారు. అలాగే కన్వేయన్స్ డ్రైవర్లకు రావలసిన వేతనాలను పూర్తిస్థాయిలో ఓనర్లు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కార్మికులకు సీఎం పిఎఫ్ అమలు చేయడం లేదని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం కన్వేయన్స్ డ్రైవర్లకు సీఎం పిఎఫ్ అమలు చేయాలని చెప్పినా, అది మాటల వరకే ఉంటుందే తప్ప, అమలు చేయించడంలో విఫలమవుతున్నారు. సింగరేణి యాజమాన్యం స్పందించి కన్వేయన్స్ డ్రైవర్లకు సీఎం పిఎఫ్ అమలయ్యే విధంగా చొరవ తీసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కత్తెర్ల తిరుపతి, ఉప్పరి రవి, ముష్కే భాస్కర్, అల్లంల శ్రీనివాస్, చెరుకు ఓదెలు, శ్రీనివాస్, నాగస్వామి, యం . రమేష్, పి. సతీష్, శ్రీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో పరకాల నడికూడ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు.



పరకాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ కేడర్ రోజు రోజుకి ఖాళీ అవుతుంది. పరకాల,నడికూడా మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేడు హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లిపరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.నడికుడ మండలం నుండిపర్నెం తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ రాయపర్తి, బొల్లె బిక్షపతి మాజీ జడ్పీటిసి జిల్లా రైతు బంధు కో ఆర్డినేటర్, పెండ్యాల విక్రమ్ రెడ్డి ఫర్టీలైజర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర పల్లి,దార్న చంద్రమౌళి రాయపర్తి సొసైటీ చైర్మన్ , అల్లె సంతోష్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రాయపర్తి,చిగురు మామిడి రాజ్ కుమార్ రజక సంఘం అధ్యక్షులు రాయపర్తి,

చెలుమల్ల ప్రశాంత్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు రాయపర్తి, పంజాల సారంగపాణి మాజీ వార్డు మెంబర్ పులిగిల్ల.పరకాల మండలం నుండి బొజ్జం రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లక్క పేట, బొజ్జం రజిత ఎంపీటీసీ మలక్ పేట , భయ్యా రాజేందర్ మాజీ సర్పంచ్ మల్లక్క పేట,

బొజ్జం రవీందర్ నీటి సంఘం చైర్మన్ మల్లక్క పేట పలువురు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నీ వీడి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కండువా తప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత– రామకృష్ణ, నడికూడా మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్హల్ రావు , మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి , కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

## పర్యావరణాన్ని బతికించుకోవాలి





చెన్నరావుపెట ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): శరీరంలోకి పోతే క్యాన్సర్ కు భూమి లోకి వెళితే పర్యావరణంకు ప్లాస్టిక్ ముప్పు పొంచి ఉందిగ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో, ఆశాజ్యోతి మండల సమైక్య సహకారంతో మండలంలో వివిధ గ్రామాలలో ప్లాస్టిక్ నివారణ, మరియు నీటి పొదుపు ఆవశ్యకత పైన గౌరవ పి డి, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి గారి పిలుపుమేరకు మండలంలో మహిళా సంఘాలతో అవగాహన మరియు ప్రతిజ్ఞలు చేపడుతున్నామని అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ గారు తెలిపారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పెద్ద మొత్తంలో తగ్గించడానికి మహిళా సంఘాల సభ్యులు సహకరిస్తే సాధ్యమవుతుందని, రోజువారి వినియోగంలో నిత్యం వినియోగిస్తున్నా తక్కువ మందం గల మైక్రాన్స్ తో కూడిన ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, మన ఆరోగ్యాల మీద చాలా ప్రభావం చూపుతుందని, ఆహార పదార్థాల వినియోగంలో, అన్న పానీయాల విషయాలలో ప్లాస్టిక్ ను వినియోగించడం ద్వారా మనకు తెలియకుండానే జీర్ణ కోశం లోకి చాలా సూక్ష్మ రూపంలో వెళ్ళిన ప్లాస్టిక్ అవశేషాలు రాబోయే రోజులలో క్యాన్సర్ కారకాలకు దారితీస్తున్నవని, మన ఆరోగ్యాల కోసం అయినా ప్లాస్టిక్ వినియోగమును తగ్గిస్తూ జాగ్రత్త పడవలసిన అవసరం ఉందని, పర్యావరణంలో కలవడం వలన వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదని, భూసారం కూడా దెబ్బతింటుందని, అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో మహిళలందరూ కూడా ప్రతిన భూని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిందిగా ఏపీఎం ఈశ్వర్ గారు తెలిపారు. చెన్నారావుపేటలో కటయ్య, ఉప్పరపల్లిలో శ్రీలత, అమీనాబాద్ లో మంజుల, పాపయ్య పేటలో సుజాత గారి ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సభ్యులచే ఈ అంశాలపై ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, చిన్న సంఘాల సభ్యులు కూడా దీనిపైన అవగాహన కలిగి, ప్లాస్టిక్ నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలో గ్రామ సంఘాల ప్రతినిధులు హంస స్వప్న, సిహెచ్ సుజాత, నాంపల్లి శిరీష, అనిత, వివో ఏలు మంజుల, ఆమని, శరత్ బాబు, రమ, కోమల, జ్యోతి అనిత మొదలగు వారు పాల్గొన్నారు.

# సార్వత్రిక 10 వ తరగతి ,ఇంటర్ పరీక్షలు పక్డందీ గా నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్



మెదక్, ( 2024 ఏప్రిల్ 20 వుదయం ప్రతినిధి ) : ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే సార్వత్రిక 10వ తరగతి ,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని విడియో కాన్ఫరెన్స్ హాలు లో సార్వత్రిక 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై డి.ఇ.ఓ రాధా కిషన్ తో తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత జాగరూకతతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రం లోకి చేరుకోవాలన్నారు. జిల్లాలో పదవ తరగతిలో 680 మంది విద్యార్థులకు గాను మెదక్, నర్సాపూర్ , తూప్రాన్ లో మూడు కేంద్రాల ఏర్పాటు చేయబడినయని ఇంటర్మీడియట్ లో 1060 మంది విద్యార్థులకు గాను మెదక్( 2) నర్సాపూర్ (2 ), తూప్రాన్ ( 1 ) మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక సిట్టింగ్స్ స్క్వార్డు ను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది నిరంతరాయంగా విద్యుత్తు త్రాగునీరు , రవాణా సౌకర్యాలు కల్పించాలని అధికారుల ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ , ఆర్టీసీ మేనేజర్ సుధా, పోస్టల్ అధికారి దౌలత్ భాషా, విద్యుత్ అధికారి మోహన్ బాబు, మెదక్ టౌన్ సిఐ దిలీప్ కుమార్, పరీక్ష సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## - యల్ వి యాదవ్ ఆధ్వర్యంలో అన్న దానం





నల్లగొండ, ఏప్రిల్ 20, (వుదయం ప్రతినిధి):తెలుగుదేశం పార్టీ అధినేత, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను నల్గొండ అసెంబ్లీ ఇంచార్జి యల్ వి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 400 మంది సమక్షంలో కేక్ కట్ చేసి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ మాట్లాడుతూ దేశం మెచ్చిన నేత చంద్రబాబు నాయుడు అని, ఆయన సేవలు ఈ దేశానికి అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు , పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సిద్ధిక్, పట్టణ ప్రధాన కార్యదర్శి గోగుల నాగరాజు, నాయకులు తేలు రవి, జంపాల చంద్రశేఖర్, మహేశ్వరం గోపాల్, కంచనపల్లి క్రాంతికుమార్, గంగాధర్ స్వరాజ్, భూతం వెంకటయ్య, దాడి మధుసూదన్ రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల్లో సిర్పూర్ కి రూ.100 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు

## : సిర్పూర్ ఎమ్మెల్యే.



కాగజ్ నగర్, ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): 100 రోజుల్లో సిర్పూర్ నియోజకవర్గాని కి రూ.100 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు అయినట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డా,పాల్వాయి హరీష్ బాబు శనివారం రోజున పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి మాధవితో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించినట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డా పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్రానికి ఏమి చేసిందని ప్రశ్నిస్తున్నారని, దానికి సమాధానంగా ఈ పత్రికా సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. కేవలం సిర్పూర్ నియోజకవర్గానికి గత 100 రోజుల్లో 100 కోట్ల రూపాయల నిధులు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని, ఇది కేవలం మోదీజీ నాయకత్వం వల్లే సాధ్యమవుతుందని అన్నారు. రూ.53 కోట్లతో చింతగూడ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు. రూ. 18 కోట్ల రూపాయలతో పెంచికల్ పేట్ - దహేగాం మధ్యలో పెద్దవాగుపై రెండవ వంతెన నిర్మాణం. కాగజ్ నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీలో రైల్వే అండర్ బ్రిడ్జీ నిర్మానికి 5 కోట్లు, ఈజ్ గాం లోని విలేజ్ నంబర్ - 10 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి 5 కోట్లు, వంజిరి వద్ద ఆర్ యు బి నిర్మాణానికి 5 కోట్లు మరియు శివపూర్ వద్ద ఆర్ యు బి నిర్మాణానికి 5 కోట్లు మాంజూరు చేశారని తెలిపారు. రూ. 10 కోట్లతో జాతీయ ఉ పాధి హామీ పనుల కింద గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం. 100 రోజుల్లోనే దాదాపు రూ. 100 కోట్ల నిధులను కేవలం సిర్పూర్ నియోజకవర్గానికి సమకూర్చిన మోదీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అదే ఒరవడిలో రాష్ట్ర ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గానికి ఏమి చేసిందని, కనీసం కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, గతంలో మంజూరైన పనులు చేయించడంలో కూడా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బిచ్చగత్తె అవతారం ఎత్తి ఈ నాలుగు నెలలలో రూ. 20 వేల కోట్ల రూపాయల అప్పులు చేసిందని, ఈ నెల 23 వ తారీఖు ఇంకో రూ. 1500 కోట్ల రుణం కోసం ఆర్బీఐ వద్ద బాండ్ల వేలానికి పూనుకున్నారని విమర్శించారు. కేవలం ఒక్క నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందంటే రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధిని అంచనా వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శాసన సభ్యులుగా భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలకు సంక్రమించిన రాజ్యాంగబద్ధ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మంత్రి సీతక్క హరిస్తున్నారని, ఈ విషయంలో గవర్నర్ కి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. ఆ లేఖ ప్రతిని విలేఖరులకు విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు తిరస్కరించిన కాంగ్రెస్ నాయకులను వెంటబెట్టుకుని వారిని రాజ్యాంగేతర శక్తులుగా తయారు చేస్తున్నారని, ప్రజలందరూ ఈ వ్యవహారాన్ని గుర్తించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న ఈ విధానాన్ని తిప్పి కొడతామని, ప్రజల్లో ఈ విషయాన్ని చర్చకు పెట్టి వీరి అడ్డగోలు వ్యవహారాన్ని ఎండగడతామని తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు బికన్ షా పుట్టినరోజు వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బికన్ షా పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డిని కలిసి వారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీయ బేగం, 2వ డివిజన్ ఇంచార్జ్ వీరబాబు, డివిజన్ ప్రెసిడెంట్ చందు, ప్రశాంత్, ఆదిరెడ్డి, ఫణిగుప్త, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు ముధోల్ కు మంత్రి సీతక్క రాక

ముధోల్ ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం నియోజకవర్గం కేంద్రమైన ముధోల్ కు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణ, పార్టీ ఇంచార్జి నారాయణరావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి, వేణుగోపాలాచారి లు హాజరుకానున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తల సమావేశం పార్టీ గెలుపు పై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పదాధికా రులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గ్రామాల్లో ఘనంగా అంబలి (బార్సి) పండుగా



ముధోల్, ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి):మండల కేంద్రమైన ముధోల్తో పాటు వివిధ గ్రామాల్లో శనివారం రైతులు అంబలి బార్సి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అంబలి బార్సి పండుగను పురస్కరించుకొని రైతులు వేకువజామునే తమ పంట పొలాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యలతో ఉండాలని మొక్కలు చెల్లించుకున్నారు. అదేవిధంగా వేసవి పనులను పూజ అనంతరం పంట పొలాల్లో ప్రారంభిస్తారు. ఉగాది తర్వాత రైతులు అంబలి బార్సి పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. రైతులు పంట పొలాల్లో పూజా కార్యక్రమాలు అనంతరం తమ ఇరుగుపొరుగు వారిని విందుకు ఆహ్వానించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా అంబలి బార్సి పండుగ సందడి కనిపించింది.

# చెరువుల కొలతలు తీసుకున్న అధికారులు



ముధోల్ ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): ముధోల్ మండలంలోని చించాల గ్రామంలోని కొత్తచెరువు కొలతలను శనివారం రెవెన్యూ-ఇరిగేషన్ అధికారులు తీసుకున్నారు. గ్రామంలోని కొత్త చెరువులో అనుమతి లేకుండా రాత్రి సమయంలో జెసిబి సాయంతో అక్రమ తవ్వకాలు చేపడుతున్న విషయాన్ని తహసిల్దార్ తో పాటు ఎంపీడీవో దృష్టికి వినతి పత్రం అందించి స్థానికులు తీసుకొచ్చారు. దీంతో స్పందించిన అధికారులు కొత్త చెరువులో కొలతలను తీసుకొని ఉన్నతాధికారులకు నివేదికను అందిస్తామని వెల్లడించారు. గ్రామస్తులకు పలు వివరాలు సైతం అడిగి తెలుసుకున్నారు. చెరువుల్లో అనుమతి లేకుండా తవ్వకాలు చేపడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టంగా పేర్కొన్నారు. ఇరిగేషన్ ఏఈ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణ తదితరులు ఉన్నారు.

# ఓడినా 5 ఏళ్లుగా ప్రజల్లోనే.

## - ఇంటింటి ప్రచారంలో "పులివర్తి వినీల్.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): మా నాన్నకు ప్రజలే కుటుంబ సభ్యులు అని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఫూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన తిరుపతి రూరల్ మండలం, ఓటేరు పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం పులివర్తి వినీల్ మాట్లాడుతూ ఓటమితో కృంగి పోకుండా నిత్యం ప్రజా సమస్యలపై నా తండ్రి పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆయనకు నియోజకవర్గంలో సమస్యలు, ప్రజల కష్టసుఖాలను తప్ప వేరే వ్యాపకం లేదని పేర్కొన్నారు. యువత భవిష్యత్తు కోసం, ఆడబిడ్డల భద్రత కోసం పరితపిస్తున్నారని అన్నారు. ఖచ్చితంగా మార్పు నా తండ్రి పులివర్తి నాని తోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఏ ఒక్క అవినీతి ఆరోపణలు లేని నా తండ్రిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై ఆలేరు పట్టణంలో బీర్ల ఐలయ్య ప్రచారం



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి): భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలసి గడప గడప ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో హెర్ కటింగ్ షాప్ కటింగ్ చేస్తూ, చాయి షాప్ లో చాయ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేటలో గడపగడపకు బిజెపి ప్రచారం





కాసిపేట ఏప్రిల్ 20 (వుదయం విలేకరి)బిజెపి కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెర్రబెల్లి ఆదేశాల మేరకు గడప గడప కు ప్రచారం నిర్వహించారు 25,30 పోలింగ్ బూత్ అధ్యక్షులు బి ఎల్ ఎ 2 బూత్ కో ఆర్డినేటర్ లు ప్రతి ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ పథకాలను వివరిస్తూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీ నీ మూడోసారి ప్రధానిగా గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది అని తెలిపారు

# పులివర్తి నాని గారి విజయం దేవర మనోహర ధ్యేయం.



తిరుపతి జిల్లా, చంద్రగిరి ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధ):లో అంగరంగ వైభవంగా మొదలైన మినీ వారాహి ప్రచార వాహనం తెలుగుదేశం, జానసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎన్డీయే కూటమి అభ్యర్థి శ్రీ పులివర్తి నాని గారిని అఖండ మెజారిటీతో గెలిపించాలనే ధృడ సంకల్పంతో చంద్రగిరి నియోజకవర్గ జనసేన ఇంఛార్జి శ్రీ దేవర మనోహర గారు ఈరోజు చంద్రగిరి కోట దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద పూజలు నిర్వహించి అట్టహాసంగా ప్రారంభించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వస్తున్న నాయకుడు శ్రీ పులివర్తి నాని గారికి అండగా జానసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ముందుకు వచ్చిన ఇన్చార్జి శ్రీ దేవర మనోహర ఈరోజు 7 మండలాల అధ్యక్షులతో, జనసైన్యంతో, వీర మహిళలతో, తెలుగు తమ్ముళ్లు, మహిళల మధ్యన తనవంతు మద్దతుగా ప్రచార వాహన్నాన్ని రాయలవారు పాలించిన పుణ్యస్థలంలో చంద్రగిరి మండల టిడిపి అధ్యక్షుడు శ్రీ పల్లినేని సుబ్రమణ్యం, జానసేన మండల అధ్యక్షులు తపసి మురళి రెడ్డి, బిజెపి కన్వీనర్ పురుషోత్తం నాయడు, టీడిపి సీనియర్ నాయకులు కరుణాకర్, గౌస్ భాషా, జేఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి లతో కలిసి జనసేన ఇన్చార్జి దేవర మనోహర గారు జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు.

# సినిమా

## లియో మూవీలను అందుకే రిజెక్ట్ చేశా



తమిళ సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరోలలో ఒకరు అయినటువంటి విశాల్ తాజాగా రత్నం అనే సినిమాలో హీరోగా నటించాడు. ఈ మూవీ కి కోలీవుడ్ ఇండస్ట్రీ లో మంచి గుర్తింపు కలిగిన దర్శకులలో ఒకరు అయినటువంటి హరి దర్శకత్వం వహించగా... మోస్ట్ బ్యూటిఫుల్ నటీమని ప్రియ భవాని శంకర్ ఈ సినిమాలో విశాల్ కు జోడిగా నటించింది. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ మూవీ కి సంగీతం అందించాడు. ఈ మూవీ ని ఏప్రిల్ 26 వ తేదీన థియేటర్ లలో విడుదల చేయనున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ఇప్పటికే ఈ మూవీ బృందం ఈ సినిమా యొక్క ప్రచారాలను మొదలు పెట్టింది. అందులో భాగంగా ఈ మూవీ నుండి అనేక ప్రచార చిత్రాలను విడుదల చేసింది. వాటికి మంచి రెస్పాన్స్ జనాల నుండి లభించింది. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రస్తుతం ఈ సినిమా హీరో అయినటువంటి విశాల్ అనేక ఇంటర్వ్యూవలలో పాల్గొంటూ వస్తున్నాడు. అందులో భాగంగా విశాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నాడు. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా విశాల్ తాను గతంలో కొన్ని సినిమాలను రిజెక్ట్ చేశాను. అలా వాటిని ఎందుకు రిజెక్ట్ చేయవలసి వచ్చింది అనే వివరాలను తెలియజేశాడు. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా విశాల్ మాట్లాడుతూ ... నాకు గతంలో అల్లు అర్జున్ హీరోగా గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందిన వరుడు సినిమాలో ఆర్య చేసిన పాత్ర ఆఫర్ వచ్చింది. కానీ ఆ టైం లో నేను ఇతర మూవీ లతో బిజీగా ఉండడం వల్ల ఆ పాత్రను చేయలేకపోయాను అని చెప్పాడు. అలాగే విజయ్ హీరో గా లోకేష్ కనకరాజు దర్శకత్వంలో రూపొందిన లియో మూవీ లో అర్జున్ చేసిన పాత్ర ఆఫర్ మొదట నాకు వచ్చింది.

## ప్రియదర్శి, నభా నటేష్‌ల మధ్య ‘డార్లింగ్’ పంచాయితీ.. అసలు కారణం ఇదే.!

టాలీవుడ్ నటుడు ప్రియదర్శి, హీరోయిన్ నభా నటేష్‌లు గొడవపడినట్లు రీసెంట్‌గా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. హీరో ప్రభాస్ వాయిస్‌తో డబ్‌స్మాష్ వీడియోను నటి నభా ఇటీవలే పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌పై స్పందించిన ప్రియదర్శి ‘వావ్.. సూపర్ డార్లింగ్.. కిర్రాక్’ అంటూ రిట్కప్లై ఇచ్చాడు. దీంతో నభా కోపంగా డార్లింగ్ ఎవరు. ‘ఐపీసీ సెక్షన్ 354ఏ ప్రకారం పరిచయం లేని ఒక స్త్రీని డార్లింగ్ అని సంభోదించడం లైంగిక వేధింపులతో సమానం’ ‘మిస్టర్.. కామెంట్ చేసే ముందు మాటలు జాగ్రత్త’ అని నభా రిప్లయ్ ఇచ్చింది. అయితే ఈ వివాదం అంతా ఒక సినిమా ప్రమోషన్స్‌లో భాగంగానే వీళ్లు చేసినట్లు కామెంట్లు వచ్చాయి. అయితే నెటిజన్లు అనుకున్నట్లుగానే ప్రమోషన్స్‌లో భాగంగా ఇలా చేశారు. ప్రియదర్శి, నభా నటేష్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘డార్లింగ్’. ఈ సినిమాకు అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తుండగా.. హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను చిత్రయూనిట్ విడుదల చేసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న తరువాత భార్య చేతిలో కీలు బొమ్మగా మారిన భర్తల స్టోరీగా ఈ సినిమా రానున్నట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల, మోయిన్, శివా రెడ్డి, మురళీధర్ గౌడ్, కళ్యాణి రాజ్, సునీత మనోహర్, ముళ్లపూడి రాజేశ్వరి, అభిజ్ఞ, జీవన్, కృష్ణ తేజ, విష్ణు, సంజయ్ స్వరూప్, రఘుబాబు, ప్రియాంక, స్వప్నిక, శివరంజని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.





## ఒక్క మెసేజ్‌తో ‘సలార్’ బైక్‌ను సొంతం చేసుకోండి


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌– దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం సలార్. గత ఏడాది డిసెంబరులో విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచింది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సుమారు రూ. 700 కోట్లకుపైగానే కలెక్ట్ చేసింది. దీంతో వెంటనే ‘సలార్’ రెండో భాగం ‘సలార్: శౌర్యంగపర్వం’ పనులను ఆరంభించారు ప్రశాంత్ నీల్. ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి కావస్తుండటంతో ఇదే నెలలో షూటింగ్‌ని ఆరంభించాలనుకుంటున్నారని తెలిసింది. సినిమా థియేటర్లు, ఓటీటీలో సందడి చేసిన సలార్ ఇప్పుడు బుల్లితెరలో వచ్చేందుకు రెడీ అవుతుంది. ఈ నేపథ్యంలో సలార్ మూవీ ఏప్రిల్ 21న ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు స్టార్ మాలో టెలికాస్ట్ కానుంది. ఈ సినిమాను చూస్తూ బైక్‌ను గెలుచుకోవచ్చని హొంబలే ఫిలిమ్స్ ప్రకటించింది. ఏ విధంగా సలార్ బైక్‌ను సొంతం చేసుకోవాలో కూడా హొంబలె ఫిలిమ్స్ తమ ఎక్స్ అకౌంట్ ద్వారా వెల్లడించింది.. ఏప్రిల్ 21న సలార్ సినిమాను చూస్తున్న సమయంలో స్క్రీన్ పై ఒకవైపు బైకు కనిపిస్తూ ఉంటుందట, ఆ బైక్ ఎన్ని సార్లు స్క్రీన్ మీద కనిపించిందో ప్రేక్షకులు లెక్కబెట్టాలి. అదే సమయంలో ఎస్సెమ్మెస్ లైన్లు ప్రారంభమౌతాయి. ఆ వెంటనే 9222211199 నంబర్‌కు %బాూాూాూా=% అని టైప్ చేసి పంపించాలి. ఈ ఎస్సెమ్మెస్‌లను ఏప్రిల్ 21 రాత్రి 8 గంటల నుంచి పంపించాల్సి ఉంటుంది. దీంతో సలార్‌లో ప్రభాస్ ఉపయోగించిన బైక్ మాడల్‌ను ఎలాగైనా దక్కించుకోవాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## బాలయ్య 109 టార్గెట్ సంక్రాంతి కాదు



బాలకృష్ణ దర్శకుడు బాబీ కలయికలో రూపొందుతున్న సినిమాకు ఎన్నికల కోసం బ్రేక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వచ్చే నెల పదమూడు వరకు హీరో పాల్గొనే అవకాశం లేకపోవడంతో టీమ్ పూర్తయిన భాగానికి పోస్ట్ ప్రొడక్షన్ తో పాటు తదుపరి షెడ్యూల్స్ కి సంబంధించిన పనులను ప్లాన్ చేసుకోవడంలో బిజీగా ఉంది. కొంత లేట్ అయినా పర్వాలేదు అభిమానులు 2025 సంక్రాంతి బరిలో ఉండాలని కోరుకుంటున్నారు. పండగ సెంటిమెంట్ ని మరోసారి వాడుకుంటూ బ్లాక్ బస్టర్ కొట్టొచ్చని ఆశ పడుతున్నారు. అయితే బాలయ్య 109 టార్గెట్ సంక్రాంతి కావడం లేదు. ఎందుకంటే ఎలక్షన్లు పూర్తవ్వగానే వీలైనంత వేగంగా షూట్ చేసేలా బాబీ రెడీ అవుతున్నాడు. గత ఏడాది భగవంత్ కేసరి తరహాలో దసరాకు రిలీజ్ చేసే ఆలోచనలో సితార ఎంటర్ టైన్మెంట్స్ టీమ్ ఉందని ఇన్ సైడ్ టాక్. మరో బలమైన కారణం కూడా ఇక్కడ చెప్పుకోవాలి. ఇదే సంస్థ నుంచి వచ్చే సంవత్సరం సంక్రాంతికి రవితేజ– భాను భోగవరపు కాంబో మూవీని ఆల్రెడీ లాక్ చేశారు. ప్రాజెక్టు అనౌన్స్ మెంట్ రోజే రిలీజ్ గురించి స్పష్టంగా పేర్కొన్నారు. అంటే బాలయ్యది అంత ఆలస్యం కాదనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాకపోతే తేదీ ఎప్పుడనేది కొంత కాలం సస్పెన్సే. ఆగస్ట్ నుంచి డిసెంబర్ దాకా నెలకు రెండు మూడు క్రేజీ చిత్రాలు ఆల్రెడీ డేట్లను బ్లాక్ చేసుకుని ప్రకటనలు ఇచ్చాయి. మరికొన్ని పరిస్థితులను బేరీజు వేసుకుని అనౌన్స్ మెంట్ కు రెడీ అవుతున్నాయి. ఓజి, దేవర, పుష్ప 2, భారతీయుడు 2, కంగువా, సరిపోదా శనివారం, గేమ్ ఛేంజర్ తదితరాలన్నీ క్యూ కట్టి ఉన్నాయి. వీటిని పరిగణనలోకి తీసుకుంటూనే బాలయ్య 109కి బెస్ట్ డేట్ పట్టాలి. ఒకవేళ అనూహ్యంగా ఏదైనా జరిగి జనవరికి కర్చీఫ్ వేసిన రవితేజ తప్పుకుంటే అప్పుడు బాలకృష్ణ చిరంజీవిల పోటీని మరోసారి చూడొచ్చు. కానీ ఆ క్లాష్ ఈసారి ఉండకపోవచ్చు.

## బాలీవుడ్‌లో ఆల్ టైమ్ రికార్డ్ సెట్ చేసిన ‘పుష్ప’



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ‘పుష్ప : ది రూల్’ బాలీవుడ్‌లో ప్రారంభమైంది. సినిమా విడుదలకు ముందే అక్కడ రికార్డ్ బద్దల కొడుతుంది. ఇండియన్ సినిమా మార్కెట్‌ను షేక్ చేస్తూ ఈ సినిమా రైట్స్ రికార్డు ధరకు అమ్ముడుపోయాయని తెలుస్తోంది. పార్ట్–1 సూపర్ హిట్ కావడంతో సీక్వెల్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పుష్పగాడి టార్గెట్ గ్లోబల్ మార్కెట్‌పై కూడా పడింది.

సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘పుష్ప : ది రూల్’ సినిమా థియేట్రికల్ హక్కులను రూ.200 కోట్ల రూపాయలకు ప్రముఖ బాలీవుడ్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీ కొనుగోలు చేశారని తెలుస్తోంది. ఇది బాలీవుడ్‌లో ఆల్ టైమ్ రికార్డ్ డీల్ అని చెప్పవచ్చు. నాన్ హిందీ సినిమాను బాలీవుడ్‌లో అంత భారీ దక్కించుకోడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. పుష్ప సినిమా కోసం ఓటీటీలో కూడా గట్టిపోటీ ఉంది. ఎలాగైనా ఈ సినిమాను దక్కించుకోవాలని నెట్‌ఫ్లిక్స్ రూ.250 కోట్ల వరకు కోట్ చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇది నిజమైతే డిజిటల్ హక్కుల్లో కూడా పుష్పనే టాప్ అవుతుంది. గతంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఓటీటీ రైట్స్ కోసం రూ. 170 కోట్లు పెట్టారు. దేశవ్యాప్తంగా పుష్ప చిత్రంపై భారీ అంచనాలు ఉండటంతో మార్కెట్ స్థాయి కూడా అదే రేంజ్‌లో పెరిగిందని చెప్పవచ్చు. సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న విడుదల కానుంది.

# వైసీపీ దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలి

-మొదటి పేజి తరువాయి

సోమిరెడ్డి ఈ ఎన్నికల్లో గెలవడం ఖాయమని చంద్రబాబు జోస్యం చెప్పారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టానని తెలిపారు. మీ పిల్లలని చదివించుకోవాలంటే ఈ ప్రభుత్వం స్కాలర్ షిప్పులు ఇస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న డబ్బంతా ఎక్కడికి పోయిందంటే, తాడేపల్లి కొంపకి పోయిందా లేదా? అని నిలదీశారు.

ట్రాక్టర్ ఇసుక గతంలో రూ.వెయ్యి.. ఇప్పుడెంత రూ.5వేలు అయిందన్నారు. మిగిలిన డబ్బంతా జగన్ దగ్గరే ఉందని చెప్పారు. ఆయన వేసే ఎంగిలి మెతుకులతో మనమంతా బతకాలా అని ప్రశ్నించారు. తాను ప్రజలే రాజులు కావాలని అనుకుంటానని.. ప్రతి పేదవాడిని ఆర్థికంగా ముందు తీసుకెళ్తానని వివరించారు. తన హయాంలో నెల్లూరులో 46వేల టిడ్కో ఇళ్లు కట్టానని స్పష్టం చేశారు. ఆ ఇళ్లకి రంగులేసుకుని, ఒక్క ఇళ్లయినా పేదలకు ఈ సైకో జగన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కరెంట్ ఛార్జీలు తగ్గిస్తానని 9 సార్లు పెంచారని మండిపడ్డారు. ఆక్వా రంగానికి పూర్వ వైభవం తెస్తానని హామీ ఇచ్చారు. రూ.1.5లకే యూనిట్ కరెంట్ ఇస్తానని మాటిచ్చారు.

జగన్ శవరాజకీయాలు చేశాడా? లేదా? అని ప్రశ్నించారు. వృద్ధులని ఎండలో తిప్పి, కొందరి ప్రాణాలు పొట్టన పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. మొన్నేమో కోడికత్తి డ్రామా... ఇప్పుడేమో గులకరాయి... ఆ గులకరాయితో డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. మళ్లీ ఈ దాడిని తానే చేయించానని వైసీపీ నేతలు చెబుతున్నారని దుయ్యబట్టారు. కాకాణి కోర్టులో ఫైళ్లు దొంగిలించారని ఆరోపించారు.

ఈ దొంగ గతంలో గోవా నకిలీ మద్యం పంపిణీ చేశారని విమర్శించారు. ఆ కేసు ఇంకా కోర్టుల్లో నడుస్తోందని.. ఏదీ వదలబోనని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పుడేమో పంటపాళెంలో మంత్రి కాకణి గోవర్ధన్‌రెడ్డిది పోలీసులు ఒక మద్యం డంప్ పట్టుకున్నారని చెప్పారు. జగన్ ఇచ్చేది నకిలీ నవరత్నాలని విమర్శించారు. టీడీపీ ఇచ్చేది సూపర్ సిక్స్ అని తెలిపారు. అందరి జీవితాల్లో వెలుగులు నింపుతామని అన్నారు. రైతులని ఆర్థికంగా ఆదుకుంటానని... రైతులని రాజులని చేస్తానని



హామీ ఇచ్చారు. ప్రజల కోసం, రాష్ట్రం కోసం ఈ కూటమి అవసరమని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంచి వ్యక్తి అని కొనియాడారు. ఏపీ బాగుండాలని కోరుకునే వ్యక్తి అని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేఖ ఓటు చీలితే దుర్మార్గులకి అవకాశం వస్తుందని, అందుకే మనతో కలిసి పవన్ వచ్చారని తెలిపారు. ముస్లింలు ఆలోచించాలని ఈ దుర్మార్గపు జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు తమతో కలిసి రావాలని కోరారు. గతంలో ఎన్డీఏతో కలిసి ఉన్నప్పుడు ముస్లింలకి ఏ అన్యాయమైనా జరిగిందా? అని ప్రశ్నించారు. కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నో మైనార్టీల కోసం పలు పథకాలు అమలు చేశానని గుర్తుచేశారు. రేపు జగన్ గెలిస్తే తన కేసుల కోసం ఎవరితో కలుస్తారో ఆలోచించాలన్నారు. తల్లిని చూడని వాడు, చెల్లికి అన్యాయం చేసినోడు, మనకేం న్యాయం చేస్తాడో ఆలోచించాలని అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి నేతలు విజయం సాధించడం ఖాయమని చంద్రబాబు జోస్యం చెప్పారు.

ఎండల బాదుడు కంటే వైసీపీ ప్రభుత్వ బాదుడే ఎక్కువగా ఉందని ఈ సభను చూస్తే అర్థమవుతోందని, రాజకీయ వేడి ముందు వేసవి వేడి కొట్టుకుపోతుందని పేర్కొన్నారు. ఈ అగ్నిలో మే 13న వైసీపీ మసైపోతుందని వ్యాఖ్యానించారు. "ఈ ముఖ్యమంత్రికి ఒళ్లంతా అహంకారం. ఎక్కడికక్కడ దోచుకోవడం తప్ప ఇంకేమీ తెలియదు. ఇలాంటి ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాలి. ఇందాక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొన్ని విషయాలు చెప్పారు. నేను ఎప్పుడో కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 అని విన్నాను. ఎందుకంటే, నా నియోజకవర్గం కుప్పం పక్కనే కేజీఎఫ్ ఉంటుంది. కుప్పంలో కూడా గోల్డ్ మైన్స్ ఉన్నాయి. కానీ కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 చూడాలంటే కోలార్ వెళ్లాలి... కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి. కేజీఎఫ్ అంటే కాకాణి గోవర్ధన్ ఫీల్డ్స్. కాకాణీ... కేజీఎఫ్ ను సృష్టించుకున్నావు... అందులోనే నిన్ను పాతిపెడతా! అక్రమంగా క్వార్ట్జ్ తవ్వకాలు, సిలికా తవ్వకాలు, గ్రావెల్ తవ్వకాలు... ఈ అవినీతి మంత్రి ఎంత లోతుకు కూరుకుపోయాడంటే... మళ్లీ పైకొచ్చే అవకాశమే లేదు... శాశ్వతంగా గోతిలోనే ఉంటాడు! నువ్వు తవ్విన గోతులే, నువ్వు కొట్టిన కొండలే, నువ్వు దోచిన ఈ సహజ వనరులే నీ రాజకీయ జీవితానికి సమాధి కట్టబోతున్నాయి... ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నా.

ఇది కాకాణి ఇలాకా... ఆయన వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. ఆయనకు రైతుల కష్టాలు తెలుసా? రైతులకు ఆయన వల్ల మేలు జరిగిందా? ఇలాంటి మంత్రి ఉండడం సర్వేపల్లికి పట్టిన ఖర్మ! ఈయన అరాచకాలు, అక్రమ టోల్ గేట్ తో కృష్ణపట్నం నుంచి కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకు వెళ్లిపోయింది... తద్వారా 10 వేల మంది ఉపాధి కోల్పోయారు. మితిమీరిన జోక్యం, మితిమీరిన దోపిడీతో ఇష్టారాజ్యంగా వ్యవహరించాడు. అలాంటి వ్యక్తిపై పోరాడి పోరాడి సోమిరెడ్డి బక్కచిక్కిపోయాడు... అతడు మాత్రం దోచుకుని దోచుకుని ఒళ్లు బలిసిపోయింది.

ఈ గూడూరు ప్రాంతంలో ఒక్క సిలికా ద్వారానే రూ.4,500 కోట్లు దోపిడీ జరిగింది. లీజుదారులను తరిమేసి టన్నుకు రూ.1400 వసూలు చేస్తున్నారు. క్వార్ట్జ్ టన్ను రూ.3 వేలు ఉంటే, అక్రమంగా తవ్వేస్తూ రూ.50 వేలకు అమ్ముకుంటున్నారు. క్వార్ట్జ్ లోనూ దాదాపుగా రూ.4 వేల కోట్లు దోచేశారంటే వీళ్లను ఏమనాలి?" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి

-మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. చేసిన మంచి ఏదీ లేక మోసాలు, కుట్రలు, అబద్ధాలు, పొత్తులతో వస్తున్న వారిని ఈ ఎన్నికల్లో ఎదుర్కొంటున్నాం... మీరంతా సిద్ధమేనా? అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి వర్గానికి మంచి చేసి, చేసిన మంచిని చూపించి మనం ఎన్నికలకు వస్తున్నాం అని వివరించారు. చేసిన మంచి ఏదీ లేక... మేం వస్తే ఇది చేస్తాం, ఇకమీదట ఇది చేస్తాం అంటూ మళ్లీ భ్రమలు కల్పిస్తున్న ఇలాంటి అన్యాయస్తులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా? అని అన్నారు. "జగన్ ను ఓడించాలని వారు... పేదలను గెలిపించాలి, ఇంటింటి అభివృద్ధి కొనసాగించాలని మనం చేయబోతున్న ఈ పోరాటంతో 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి. అందుకు మీరంతా సిద్ధమేనా? మన ఈ సిద్ధం సభలను చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయి. ఆ ఉక్రోషం, కడుపుమంట భగ్గుమని చంద్రబాబు నాపై రాళ్లు వేయమంటున్నాడు, నన్ను దగ్ధం చేస్తానంటున్నాడు. ఇదీ చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మల అజెండా. దీనికోసం వాళ్లకు అధికారం కావాలట... జగన్ ను కొట్టడానికి, జగన్ కు హాని చేయడానికి, రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది పంచుకోవడానికి వీళ్లకు అధికారం కావాలట.

సీఎం జగన్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

రైతు రుణమాఫీపై చంద్రబాబు గతంలో మొదటి సంతకం చేస్తానన్నాడు.. చేశాడా..? పొదుపు సంఘాల రుణాలు ఒక్క రూపాయి అయినా మాఫీ చేశాడా ఇంటింటికి ఒక్క ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు.. ఇచ్చాడా ? అర్హులైన వారందరికీ మూడు సెంట్ల స్థలం ఇచ్చాడా పక్కా ఇళ్లు కట్టించాడా పది వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అన్నాడు చేశాడా ప్రతి ఊరిని సింగపూర్, హైటెక్ సిటీ చేస్తానన్నాడు చేశాడా మళ్లీ అదే ముగ్గురు ఫొటోలతో మళ్లీ వస్తున్నారు రంగురంగుల మేనిఫెస్టో అంటున్నాడు సూపర్ సిక్స్ అంటున్నాడు.. ఇంటింటికి కేజీ బంగారం అంటున్నాడు ఇంటింటికి బెంజ్ కార్ ఇస్తారట నమ్ముతారా అక్కా.. నమ్ముతారా చెల్లెమ్మా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం.. చంద్రబాబు.. నువ్వైనా



చూశావా చెప్పవయ్యా.. మీ బిడ్డ, మీ జగన్.. ఈ 58 నెలల్లో చేసిన మంచిని చెప్పుకుని ఓటు అడుగుతున్నాను ఇంటింటికి చేసిన అభివృద్ధిని, మంచిని చెప్పి ఓటు అడుగుతున్నాడు మీ బిడ్డ పాలనలోనే రెండు లక్షల డబ్బై వేల కోట్ల రూపాయలను ఎక్కడా వివక్ష, లంచాలు లేకుండా నేరుగా నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకే వెళ్లిందనే విషయాన్ని గర్వంగా చెబుతున్నాను మీ దగ్గరే, మీ ఖాతాల్లోనే, నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోనే, అవ్వా తాతల చేతుల్లోనే నేను చేసిన మంచి కనిపిస్తోందా.. లేదా అని అడుగుతున్నాను నా అక్క చెల్లెమ్మల కుటుంబాలను ఒక్కటే అడుగుతున్నాను 31 లక్షల ఇళ్ల పట్టాలతో పాటు అందులో 22 ఇళ్ల నిర్మాణం కూడా వేగంగా జరుగుతోంది గతంలో ఇంతగా పట్టించుకున్న ప్రభుత్వం, నా అక్క చెల్లెమ్మలను పట్టించుకున్న ప్రభుత్వాన్ని ఎప్పుడైనా చూశారా అని అడుగుతున్నాను. అవ్వాతాతలకు ప్రతీ నెల ఒకటో తారీఖునే ఇంటికే వచ్చే పెన్షన్.. గతంలో ఎప్పుడైనా జరిగిందా అని మీ బిడ్డ అడుగుతున్నాడు గతంలో ఎప్పుడైనా అమ్మ ఒడి లాంటి పథకాన్ని ఎప్పుడైనా చూశారా అని అడుగుతున్నాడు మీ బిడ్డ. గతంలో ఓ సున్నా వడ్డీ ఎప్పుడైనా చూశారా అని మీ బిడ్డ అడుగుతున్నాడు గతంలో ఎప్పుడైనా ఒక చేయూత లాంటి పథకం, ఓ కాపు నేస్తం లాంటి పథకం, ఓ ఈబీసీ నేస్తం లాంటి పథకం చూశారా అని అడుగుతున్నాడు మీ బిడ్డ పెద్ద చదువులు చదివే పిల్లలకు వంద శాతం పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇస్తూ వసతి దీవెన, విద్యా దీవెన లాంటి పథకాలను మీరు ఎప్పుడైనా చూశారా అని అడుగుతున్నాడు మీ బిడ్డ. ఎప్పుడూ జరగని విధంగా నేరుగా డీబీటీ ద్వారా రెండు లక్షల డబ్బై కోట్ల రూపాయలను సింహ భాగం నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లో జమ కావడం గతంలో ఎప్పుడైనా జరిగిందా అని అడుగుతున్నాడు మీ బిడ్డ చంద్రబాబుని కూడా అడుగుతున్నాను.. ఇవి నువ్వు కూడా ఎప్పుడైనా చూశావా అని అడుగుతున్నాను స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ రైతన్నలకు రైతు భరోసా, నేతన్నలకు నేతన్న నేస్తం, మత్స్యకారులకు మత్స్యకార భరోసా, సొంత వాహనాలు ఉ?న్న డ్రైవర్లకు వాహన మిత్ర, ఓ చేదోడు, ఓ తోడు, ఓ లా నేస్తం వంటి పథకాలు ఎప్పుడైనా చూశారా అని అడుగుతున్నాను ఈ పథకాలు.. గతంలో ఏ ప్రభుత్వంలో అయినా చూశారా అని అడుగుతున్నాను.

### అక్క, చెల్లెమ్మల కోసం ఇంత ఆలోచన ఎవరైనా చేశారా

నా అక్క చెల్లెమ్మల కుటుంబాల కోసం ఇంతగా ఆలోచనల చేసిన ప్రభుత్వం.. కేవలం మీ బిడ్డ పాలనలో, ఈ 58 నెలల కాలంలోనే జరిగింది మీ బిడ్డ చేసిన ఈ 58 నెలల పాలనలో ఏడు వ్యవస్థలను తీసుకొచ్చాడు ప్రతీ గ్రామంలోనూ ప్రతీ వార్డులోనూ గ్రామ సచివాలయాలు కనిపిస్తున్నాయి.. మరి ఇవి ఎవరు తీసుకొచ్చారంటే అది మీ బిడ్డ జగన్ అలాగే రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు, వాలంటీర్ వ్యవస్థ ఎవరు తీసుకొచ్చారంటే అది మీ బిడ్డ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టాం. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నేరుగా గ్రామానికే వచ్చింది ప్రతీ గ్రామంలోనూ మహిళా పోలీసులు కనిపిస్తున్నారు మరో నాలుగు అడుగులు ముందుకేస్తే నాడు-నేడుతో బాగుపడిన స్కూల్ కనిపిస్తోంది మరి ఎవరు తెచ్చారంటే.. వచ్చే సమాధానం మీ బిడ్డ జగన్ అదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీలు కూడా కనిపిస్తుంది. గ్రామానికే వచ్చిన ఫైబర్ గ్రిడ్ కూడా కనిపిస్తోంది. మీ బిడ్డ రాకమునుపు.. మీ బిడ్డ వచ్చిన తర్వాత పాలనలో ఎంత వ్యత్యాసం ఉందో ఆలోచన చేయమని చెబుతున్నాను ఇది ప్రతీ గ్రామంలోనూ ఓ లంచాలు లేని, వివక్ష లేని మీ జగన్ మార్క్, వైఎ?స్సార్‌సీపీ మార్క్ అని సగర్వంగా తెలియజేస్తున్నాను మరి చంద్రబాబు మార్క్ ఏముందని అడుగుతున్నాను

# బోండా ఉమా తప్పు చేశాడు.. అందుకే భయపడుతున్నాడు'

**విజయవాడ:** బోండా ఉమామహేశ్వర రావుకు ఓటమి భయం పట్టుకుందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. బోండా ఉమా తప్పు చేశాడు కాబట్టే భయపడుతున్నాడని తెలిపారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్లంపల్లి.. రామకృష్ణపురం 30వ డివిజన్ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి మీడియాతో మాట్లాడారు. 'బోండా ఉమ దొంగ చాటుగా ఎందుకు నామినేషన్ వేశారో చెప్పాలి. బోండా ఉమా తన కొడుకు తప్ప నామినేషన్‌కు ఎవరు వచ్చిన దిక్కులేదు. నిన్న రాత్రి బోండా ఉమ నాటక ప్రభంజనం సృష్టించాడు. నిన్న రాత్రి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించి టీడీపీ నేతలు రోడ్డుపై బైఠాయించారు. బోండా ఉమను అరెస్ట్ చేస్తారని.. అతనికి అతనే మెసేజ్‌లు ఫార్వర్డ్ చేశాడు. బోండా ఉమ ప్రవర్తన చూస్తుంటే తప్పు చేసినట్టే కనిపిస్తుంది. ..సీఎం జగన్‌పై దాడి విషయంలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. బోండా ఉమ చరిత్ర



హీనుడిగా మిగిలిపోతాడు. పోటీకి కూడా నిలబడలేని అసమర్థుడు బోండా ఉమా. బోండా ఉమా వెనకాల ప్రజలు లేరు. సీఎం జగన్ బోండా ఉమ అనుచరుల దాడిపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై బోండా ఉమా హత్య ప్రయత్నం చేయిస్తాడా?. వేముల దుర్గారావు సొంత మనిషి అని బోండా ఉమనే చెప్పాడు. ఇక.. సీఎం జగన్‌పై రాయి వేశారని.. బోండా ఉమానే ఒప్పుకున్నాడు. ఇంతకన్నా ఆధారాలు ఏమి కావాలి. బోండా ఉమకు డిపాజిట్లు కూడా రావు ఛాలెంజ్. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయ ప్రభంజనం ఖాయం. ఏప్రిల్ 22న ఉదయం విజయవాడ సెంట్రల్ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తా. సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్ దగ్గర నుండి నగరపాలక సంస్థ నుండి ర్యాలీ ఉంటుంది. ప్రతి ఒక్కరు పాల్గొని నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయాలి. సెంట్రల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తా'అని వెల్లంపల్లి అన్నారు.

## ఎలక్టోరల్ బాండ్లలో పవన్‌కు ఎంత ముట్టింది?: పోతిన మహేష్



**విజయవాడ:** ఎలక్టోరల్ బాండ్స్‌లో పవన్ కల్యాణ్‌కి ఎంత ముట్టిందో చెప్పాలంటూ వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ డిమాండ్ చేశారు. టీడీపీని పైకి తీసుకురావడమే పవన్ అజెండానా? అంటూ దుయ్యబట్టారు. పోతిన మహేష్ శనివారం మీడియాతో మాట్లాడారు. "చంద్రబాబు దగ్గర పవన్ ప్యాకేజీ తీసుకున్నారని అందరికి తెలుసు. జైలులో ములాఖత్ తర్వాత పవన్ కొన్న ఆస్తులు ఎన్ని?. బినామీ పేర్లతో ఉన్న పవన్ ఆస్తుల వివరాలు నేనే బయటపెడతా" అని పోతిన హెచ్చరించారు. కౌలు రైతుల పేరుతో ఎన్నారైల నుంచి వసూలు చేసిన చందాలెంత?. అందులో రైతులకు ఇచ్చినది ఎంత? పవన్ కళ్యాణ్ వెనకేసుకొన్నది ఎంత? నాదెండ్ల మనోహర్‌కి స్పోర్ట్స్ కారు కొనేందుకు పది కోట్లు ఎవరిచ్చారు? ఏ ఎజెండాతో పవన్ పార్టీ పెట్టారు. ఏ జెండా కోసం పనిచేస్తారు? చంద్రబాబు పల్లకీ మోయటమే పవన్ లక్ష్యమా? కాపు యువతని టీడీపీ జెండాలు మోసే కూలీలుగా పవన్ భావిస్తున్నారా? జనసైనికులకి పవన్ సమాధానం చెప్పాలి" అని పోతిన మహేష్ డిమాండ్ చేశారు. "జనసేనను వీడిన వాళ్లంతా వైఎస్సార్‌సీపీపార్టీలోనే చేరుతున్నారు. పది జిల్లాలో అస్సలు జనసేన పార్టీనే లేదు. చంద్రబాబు ఆర్థిక ప్యాకేజీకి పవన్ అమ్ముడుపోయాడు. జైలు వద్ద బాబుతో ములాఖత్ అయ్యాక పవన్ చాలా ఆస్తులు కొన్నారు. ఆ వివరాలు నా దగ్గర ఉన్నాయి. మంగళగిరి లో పార్టీ కార్యాలయం కొనుగోలుకు ఏ అకౌంట్ నుంచి డబ్బులు వచ్చాయి. ఎలెక్ట్రోల్ బాండ్స్ పేరుతో ఎంత సేకరించారో వెబ్ సైట్‌లో పెట్టాలి" అని పోతిన మహేష్ అన్నారు. టీటీడీకి ఒక్కరూపాయి కూడా పవన్ విరాళం ఇవ్వరు. ఖాజా దగ్గర ఉన్న దశావతారం టెంపుల్‌కే విరాళాలు ఇస్తారు. ఎందుకో పవన్ చెప్పాలి. నాగబాబు ,రుక్మిణి ,సెక్యూరిటీ ఖర్చులు కూడా చలమలశెట్టి నరసింహారావు భరిస్తారు. పార్టీ డబ్బులు ఏమి చేస్తున్నారో పవన్ చెప్పాలి. పవన్ ప్యాకేజీ డబ్బులు బ్లాక్ మనీని హరిహర వీరమల్లు సినిమా ద్వారా వైట్ మనీగా మార్చుతున్నారన్నది నిజం కాదా?. పవన్‌పై దిల్ రాజు ఐటీకి ఫిర్యాదు చేసింది నిజం కాదా?. పవన్ ఫ్యామిలీది బ్రాండ్ కాదు మోసం, దగా." అంటూ పోతిన మహేష్ నిప్పులు చెరిగారు. జనసేన అభ్యర్థులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జనసేన ను టీడీపీ లో విలీనం చేసేసారా?. రాజకీయాలని అడ్డం పెట్టుకొని డబ్బు సంపాదించటంలో నాదెండ్ల మనోహర్ దిట్ట. నా ప్రశ్నలకు సమాధానం ఇస్తానంటే ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం" అని పోతిన మహేష్ సవాల్ విసిరారు.

## ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తోంది

-మొదటి పేజి తరువాయి

ఇచ్చేందుకు దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తోంది అని పవన్ పేర్కొన్నారు. "రాజమండ్రి పార్లమెంటు స్థానానికి దగ్గుబాటి పురందేశ్వరి గారు పోటీ చేస్తున్నారు... వారికి నా శుభాకాంక్షలు. అలాగే, గాజుగ్లాసు గుర్తుపై రాజానగరం అసెంబ్లీ స్థానం జనసేన అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ గారు పోటీ చేస్తున్నారు. వారికి నా శుభాకాంక్షలు. తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు కేఎస్ జవహర్ గారికి, రాజానగరం టీడీపీ ఇన్చార్జి వెంకటరమణ చౌదరి గారికి నా నమస్కారాలు. ఇక్కడ జక్కంపూడి రాజా గారి పాలన మీకు నచ్చిందా? ఒకసారి ఆయన గురించి మాట్లాడే ముందు సమస్య ఏంటో చెబుతాను. చాలామంది వైసీపీ నేతల్లో నా అభిమానులు ఉన్నారు. వారు సినిమా పరంగా నేనంటే ఇష్టపడతారు. ఎంతగా నన్ను అభిమానించే వాళ్లే అయినా... దేశానికి, సమాజానికి విఘాతం కలిగిస్తూ, ప్రకృతి వనరులను దోచేస్తూ, స్కాంలు చేస్తూ ఉంటే వారిని వ్యక్తిగతంగా అభిమానిస్తానేమో కానీ, రాజకీయంగా మాత్రం వారితో నేను విభేదిస్తాను. జక్కంపూడి రాజా గారిది పెద్ద కుటుంబం. జక్కంపూడి రామ్మోహనరావు గారిని నేను ఎంతో అభిమానిస్తాను. వారి కుటుంబంపై నాకు గౌరవం ఉంది. కానీ దురదృష్టవశాత్తు రాజానగరం స్కాంలకు, గంజాయికి, ఇసుక దోపిడీకి రాజధాని అయింది. ఒకప్పుడు హైదరాబాద్ ఓల్డ్ సిటీలో బ్లేడు బ్యాచ్ గురించి విన్నాను. సరైన పాలకుడ్ని ఎన్నుకోకపోవడం వల్ల ఆ హింసాత్మకమైన సంస్కృతి ఇవాళ పచ్చని తూర్పు గోదావరి జిల్లాలోకి కూడా వచ్చేసింది. దీనికి ఒకటే మందు... ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం... వైసీపీ గూండాల తాట తీయడమే దీనికి మందు.

కొన్ని నియోజకవర్గాల్లో జనసేన నెంబర్ వన్ స్థానంలో ఉండి కూడా... ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలుసుకుని, ఆ మేరకు పొత్తు కుదుర్చుకుని సీట్ల సర్దుబాటు చేసుకున్నాం. పొత్తు ఎందుకంటే... మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని భరించలేం. వైసీపీ పాలన ఇంకొక్కసారి వస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోతుంది.

జగన్ ఈ మధ్య నన్ను ఎక్కువ తిట్టేస్తున్నాడు... పాపం! నన్ను తిడుతుంటే నాకు చాలా కోపం వచ్చేస్తుందని జగన్ అనుకుంటున్నాడు. నన్ను ఏమి తిట్టినా నాకు కోపం రాదు. కానీ ప్రజల మీద ఒక్క ఈగ వాలితే నాకు ఆపాదమస్తకం కోపం వస్తుంది. మీరు బూతులు తిట్టినా నాకు కోపం రాదు కానీ, ఒక దళిత డ్రైవర్ ను అకారణంగా, అన్యాయంగా చంపి డోర్ డెలివరీ చేయగానే నాకు వచ్చిన కోపం అంతా ఇంతా కాదు" అంటూ పవన్ ధ్వజమెత్తారు.

### పవన్ కల్యాణ్‌కు ఊపిరితిత్తుల్లో నెమ్ము... అభిమానులకు జాగ్రత్తలు చెప్పిన జనసేన పార్టీ

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. మొన్న వరుసగా రెండ్రోజుల పాటు పిఠాపురంలో ఎన్నికల ప్రచారం చేసిన ఆయన తీవ్ర జ్వరం కారణంగా వెంటనే హైదరాబాదు వెళ్లిపోయారు. మళ్లీ ఇటీవలే పిఠాపురం వచ్చి, టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఉమ్మడి ప్రచార సభల్లో పాల్గొన్నారు. కాగా, పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై జనసేన పార్టీ నేడు కీలక ప్రకటన చేసింది. రికరెంట్ ఇన్ ఫ్లుయెంజా కారణంగా పవన్ కల్యాణ్ ఊపిరితిత్తుల్లో నెమ్ముతో బాధపడుతున్నారని, ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో ఆయనకు జ్వరం వస్తోందని వెల్లడించింది. ఈ సందర్భంగా పవన్ పర్యటనల సందర్భంగా అభిమానులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో జనసేన పార్టీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. "పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి కారణంగా క్రేన్ గజమాలలు వేయవద్దు. అదే విధంగా కరచాలనాలు, ఫొటోల కోసం ఒత్తిడి చేయవద్దు. పూలు చల్లినప్పుడు నేరుగా ఆయన ముఖం మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ మేరకు జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, అభిమానులకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాము" అని పేర్కొంది.

### ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు జనసేన స్ట్రాంగ్ కౌంటర్

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఆసుపత్రులను అత్యాధునికంగా తీర్చిదిద్దుతానని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని గతంలో జగన్ హామీ ఇచ్చారని జనసేన నాయకులు గుర్తుచేశారు. జగన్ కు ఆరోగ్యం బాగాలేకపోయినా కూడా ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్లేలా వాటిని డెవలప్ చేస్తానని చెప్పిన వీడియోను ట్వీట్ చేశారు. అయితే, పేదల పరిస్థితి అటుంచితే రాష్ట్రంలో ప్రస్తుతం మంత్రులకే సరైన వైద్యచికిత్స అందట్లేదని చెప్పారు. జనసేనాని పవన్ కల్యాణ్ పై సీఎం జగన్ చేసిన విమర్శలకు జనసైనికులు కౌంటర్లతో విరుచుకుపడుతున్నారు.

జగన్ ఏమన్నారంటే..

"ప్యాకేజీ స్టార్ కు మన రాష్ట్రమంటే ఎంత చులకన అంటే జ్వరంవస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్‌కి వెళ్లిపోయేటంత చులకన. ఇంతకుముందు ఈ ప్యాకేజీ స్టార్ కు పాలకొల్లు, భీమవరం, గాజువాక మూడు అయ్యాయి.. ఇప్పుడు పిఠాపురం నాలుగోది. ఈ మ్యారేజీ స్టార్ కు ఏ ప్రాంతంపైనా ప్రేమ ఉండదు, ఏ భార్యపైనా కూడా ప్రేమ ఉండదు. పెళ్లిళ్లే కాదు.. ఇప్పుడు నియోజకవర్గాలు కూడా నాలుగయ్యాయి" అంటూ వైఎస్ జగన్ తన ట్విట్టర్ హ్యాండిల్ లో పోస్టు చేశారు.

### జనసేన కౌంటర్ ఇదిగో..

"వైజాగ్ లో కోడి కత్తి డ్రామా తర్వాత హైదరాబాద్ ఆసుపత్రిలో చేరింది ఎవరు? అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరైనా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకునేలా చేస్తానని చెప్పింది ఎవరు? అసలు పాలకొల్లులో పోటీ చేసింది ఎవరు? గులకరాయితో కొట్టుకున్నాక చిప్పు దొబ్బినట్టుంది. బాధపడకు కూటమి ప్రభుత్వంలో నీకు ఆంధ్రప్రదేశ్ లోనే మెరుగైన వైద్యం అందేలా వైద్యవ్యవస్థను నిర్మిస్తాం" అంటూ జనసేన నాయకులు ట్వీట్ చేశారు. దీనికి ఓ కౌంటర్ వీడియోను కూడా జత చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.